



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 19 సంచిక : 147 | 21-08-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



## కమిషన్‌ల కోసమే 22 ఏ జాబితా

కమిషన్‌ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం 22 ఏ తీసుకొచ్చిందని బిఆర్ఎస్ నేత, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల ఇండ్లు, ప్రయివేట్ భూములను 22 ఏ లో చేర్చే అధికారం మీకు ఎవరు ఇచ్చారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 22 ఏ ను అడ్డం పెట్టుకొని భూముల యజమానులను భయపెట్టి 30 నుండి శాతం కమిషన్లను వసూలు చేసిన మాట వాస్తవం కాదా? అని నిలదీశారు.

వివరాలు 2లో..



ధాన్యం బకాయిల ఎగవేత

## రైలుమిల్లర్లపై చర్యలకు రంగం సిద్ధం

తెలంగాణలో ప్రభుత్వ ధాన్యం బకాయిలను భారీగా ఎగవేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రైస్ మిల్లర్లపై సివిల్ సప్లయ్ శాఖ చర్యలకు సిద్ధమవుతోంది. ప్రభుత్వానికి భారీ మొత్తంలో బకాయిపడిన 20 మంది రైస్ మిల్లర్ల జాబితాను సివిల్ సప్లయ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి అందజేసినట్లు సమాచారం.

వందేమాతరంపై

## రాజకీయ వివాదం

కాంగ్రెస్ తీరును ఎండగట్టిన బిజెపి

కొత్త ముస్లింలీగ్ పార్టీ అంటూ నితిని నబీన్ విమర్శలు

2



జాతీయ గేయం 'వందే మాతరం' విషయంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య రాజకీయ వివాదం మరింత ముదిరింది. పార్టీ కార్యక్రమాల్లో వందే మాతరంలోని తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలన్న తమ 1937 నాటి నిర్ణయానికే కట్టుబడి ఉంటామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. మరోవైపు కాంగ్రెస్ నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుబట్టింది. ఈ నిర్ణయం ఆ పార్టీ దేశభక్తి, దేశం పట్ల విధేయతపై ప్రశ్నలు లేవనెత్తు తోందని ఆరోపించింది. వందేమాతరం తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని నిర్ణయించిన కాంగ్రెస్‌పై భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తీవ్ర విమర్శలు చేశారు.

# రాజీవ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళి




2

## వీర్‌భూమి వద్ద నివాళి అర్పించిన సోనియా కుటుంబం

### ఎక్స్ వేదికగా రాజీవ్‌ను స్మరించుకున్న ప్రధాని మోడీ

భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు గురువారం ఘన నివాళులు అర్పించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ఆయనకు అంజలి ఘటించారు. వారంతా రాజీవ్ గాంధీ స్మారక చిహ్నమైన వీరభూమిని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ షేర్ చేసింది. ఈ సందర్భంగా ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ కృషి ఎప్పటికీ స్మరించబడుతుందని కాంగ్రెస్ పేర్కొంది.



సిక్కు వ్యతిరేక అల్లర్ల నిందితుడు

## జైలులోనే సజ్జన్ కుమార్ మృతి

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్ (80) కన్నుమూశారు. ఢిల్లీలోని తీహార్ జైల్‌లో ఉన్న ఆయనను గురువారం సప్దర్‌జంగ్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆయన మరణించినట్టు వైద్యులు తెలిపారు.

2

తెలంగాణలో 22ఎ సెక్షన్

## దుర్వినియోగం

రాహుల్ గాంధీకి హరీష్ రావు లేఖ

హైదరాబాద్,



తెలంగాణలో 22ఎ నిషేధిత జాబితా భూముల సెక్షన్ దుర్వినియోగంపై రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో ఊఓఆం అనుమతులున్న వేలాది ప్రైవేటు ఆస్తులను 22ం జాబితాలో పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖలో 30 శాతం వసూళ్ల దందా సాగుతుంది. నిషేధిత జాబితా నుంచి ఆస్తులు తొలగించుకోవడానికి దళారులు 30? కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. 22ంపై తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. దీనిపై వెంటనే స్వతంత్ర విచారణకు రేవంత్ ప్రభుత్వం ఆదేశించాలి. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు అని లేఖలో పేర్కొన్నారు.

మంత్రి పొంగులేటి

## భారీ అవినీతి

చర్చకు సవాల్ చేసిన బిజెపి నేత

అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి కోసం ఎదురుచూపు



2

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భారీ అవినీతికి తెరలేపారని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మంత్రి అవినీతికి సంబంధించి అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని, హౌస్ కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

తెలంగాణలో దోపిడీ పాలన

## సాగుతోంది

నిషేధిత జాబితాకు పొంగులేటిదే బాధ్యత

పొంగులేటి వెంటనే రాజీనామా చేయాలి

బిజెపి ఎంపి లక్ష్మణ్ డిమాండ్

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఎవరు చెప్తే భూములను నిషేధిత జాబితాలో పెట్టారో మంత్రి పొంగులేటి చెప్పాలన్నారు. నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు.



2



భారీగా పెరిగిన

## బంగారం ధరలు

2

## ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి

అడ్మిన్ శ్రీనివాసరెడ్డి నివాసంలో సోదాలు

హైదరాబాద్,

ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి చిక్కారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీపట్నం ఆర్డీవో కార్యాలయంలో అడ్మిన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో ఉదయం నుంచి ఏసీబీ సోదాలు కొనసాగాయి. హస్తినాపురం డివిజన్ పరిధిలోని సంతోషిమాత కాలనీలో ఉన్న శ్రీనివాస్ రెడ్డి నివాసంతో పాటు 15 చోట్ల ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ డీఎస్పీ ఆనంద్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆస్తులు, పత్రాలు ఇతర కీలక ఆధారాలపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు.



2

కుమార్తె వ్యాఖ్యలు..

## క్రమశిక్షణ కమిటీ ముందు హాజరైన మంత్రి కొండా సురేఖ

తన కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఎదుట ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా తన కుమార్తె చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చారు.

# కమిషన్‌ల కోసమే 22 ఏ జాబితా

## 30శాతం కమిషన్ల వసూళ్లపై జవాబివ్వాలి

## మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విమర్శలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కమిషన్‌ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం 22 ఏ తీసుకొచ్చిందని బిఆర్ఎస్ నేత, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల ఇండ్లు, ప్రయివేట్ భూములను 22 ఏ లో చేర్చే అధికారం మీకు ఎవరు ఇచ్చారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 22 ఏ ను అడ్డం పెట్టుకొని భూముల యజమానులను భయపెట్టి 30 నుండి శాతం కమిషన్లను వసూలు చేసిన మాట వాస్తవం కాదా? అని నిలదీశారు. గురువారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం తప్పిదాలు చేసి అధికారులపై నెపం పెట్టి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తుందని విమర్శించారు. కరోనా సమయంలో సరిపడా ఆక్సిజన్, బెడ్ లు లేక ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ అవసరాల కోసం ముందు చూపుతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం సనత్ నగర్, అల్వాల్, కొత్తపేట ప్రాంతాలలో కార్పొరేట్ స్థాయి హాస్పిటల్స్ నిర్మాణ పనులు చేపట్టిందని వివరించారు. తమ ప్రభుత్వ హయాంలోనే 60 శాతం పనులు పూర్తయ్యాయి అనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. సనత్ నగర్ టిమ్స్‌ను కట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకోవడం అవివేకమని విమర్శించారు. హాస్పిటల్ లో అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించకుండా హడావుడిగా ప్రారంభించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. హాస్పిటల్ ప్రారంభోత్సవ సభలో అధికారిక కార్యక్రమం అనే సోయి లేకుండా వైద్యులు, నర్సింగ్ విద్యార్థుల ముందు ముఖ్యమంత్రి నోటికొచ్చినట్లు పచ్చి అబద్ధాలు మాట్లాడారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ లు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని, నోటిని అదుపులో పెట్టుకోవాలని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. బాధ్యత గల పదవిలో ఉంటూ గౌరవం, సంస్కారం లేకుండా నోటికొచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు సంస్కారం అడ్డం వస్తుందని, లేదంటే మీకన్నా ఎక్కువ మాట్లాడగలమని చెప్పారు. ప్రజాపాలన అని ఒక వైపు ప్రచారం చేసుకుంటూ మరో వైపు నిర్బంధాలు, అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# రాజీవ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళి

## వీర్‌భూమి వద్ద నివాళి అర్పించిన సోనియా కుటుంబం

## ఎక్స్ వేదికగా రాజీవ్‌ను స్మరించుకున్న ప్రధాని మోడీ





**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు గురువారం ఘన నివాళులు అర్పించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ఆయనకు అంజలి ఘటించారు. వారంతా రాజీవ్ గాంధీ స్మారక చిహ్నమైన వీరభూమిని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ షేర్ చేసింది. ఈ సందర్భంగా ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ కృషి ఎప్పటికీ స్మరించబడుతుందని కాంగ్రెస్ పేర్కొంది. అలాగే, దేశవ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శ్రేణులు నేడు మాజీ ప్రధాని జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎక్కడికక్కడ రాజీవ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మరోవైపు రాజీవ్ గాంధీకి ప్రధాని నరేంద్ర మోదీ కూడా నివాళులు అర్పించారు. సద్భావనా దివస్ సందర్భంగా ఆయనను మోదీ స్మరించుకున్నారు. 'భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు' అంటూ ఎక్స్ వేదికగా మోదీ పోస్టు చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నేడు సద్భావనా దివస్ జరుపుకుంటారు. ఇందులో జాతీయ ఐక్యత, శాంతి, సామరస్యం, యువతపై దృష్టి, లౌకికవాదం వంటి అంశాలు ఉన్నాయి. విభిన్న వర్గాల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, కుల, మత, జాతి భేదాలకు అతీతంగా సోదరభావాన్ని పెంపొందించడం.. ఆధునిక, సమ్మిళిత దేశ నిర్మాణానికి దోహదపడేలా భారతీయ యువతను ప్రేరేపించడం వంటివి రాజీవ్ గాంధీ దార్శనికతలో భాగం. అంతేకాకుండా, భిన్నత్వంలో ఏకత్వం అనే భారతదేశ సంప్రదాయాలు, విలువలను నిలబెట్టడానికి ఆయన కృషి చేశారు. కాగా, ఇందిరా గాంధీ హత్య అనంతరం 1984వ సంవత్సరంలో భారతదేశానికి 40 ఏళ్ల వయసులో రాజీవ్ గాంధీ 6వ ప్రధానమంత్రి అయ్యారు.

# ధాన్యం బకాయిల ఎగవేత

## రైలుమిల్లర్లపై చర్యలకు రంగం సిద్ధం

## ఇడికి నివేదిక అందచేసిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణలో ప్రభుత్వ ధాన్యం బకాయిలను భారీగా ఎగవేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రైస్ మిల్లర్లపై సివిల్ సప్లయ్ శాఖ చర్యలకు సిద్ధమవుతోంది. ప్రభుత్వానికి భారీ మొత్తంలో బకాయిపడిన 20 మంది రైస్ మిల్లర్ల జాబితాను సివిల్ సప్లయ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి అందజేసినట్లు సమాచారం. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధాన్యం బకాయిలను మిల్లర్లు ఉద్దేశపూర్వకంగా నిలిపివేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అంతేకాకుండా, ధాన్యం లావాదేవీల్లో అక్రమ మార్గాల్లో నిధులు సమీకరించడం.. హవాలా రూపంలో డబ్బులు సంపాదించడం వంటి ఆరోపణలు కూడా మిల్లర్లపై ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయా మిల్లర్ల ఆస్తులు, బ్యాంకు లావాదేవీలు, ఆర్థిక వ్యవహారాలు, ధాన్యం కొనుగోళ్లు?మిల్లింగ్‌కు సంబంధించిన రికార్డులపై సమగ్రంగా దర్యాప్తు చేయాలని ఈడీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రభుత్వ ధాన్యం బకాయిలను చెల్లించకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న మిల్లర్లపై కఠిన చర్యలకు పోలీస్ శాఖ కూడా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం 9 మంది రైస్ మిల్లర్లపై పీడీ యాక్ట్ ప్రయోగించే దిశగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిల విషయంలో పలుమార్లు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడం, బకాయిలను భారీగా పెండింగ్‌లో ఉంచడం, ఆర్థిక అక్రమాలకు పాల్పడినట్లు అనుమానాలు ఉండటంతో ఈ చర్యలకు అధికారులు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# భారీగా పెరిగిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

అమెరికా ట్రెజరీ బాండ్ దిగుబడులు తగ్గడం, డాలర్ బలహీనపడటం వంటి కారణాలతో దేశీయంగా బంగారం ధరలు భారీ పెరుగుదల నమోదు చేశాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై మార్కెట్ అంచనాలు కూడా బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,59,270గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే రూ.4300 మేర పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,46,000గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే రూ.3950 మేర పెరిగింది. మరోవైపు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కిలోకు రూ.10 వేల మేర పెరుగుదల నమోదు చేశాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2.6 లక్షలుగా ఉంది.

# కుమార్తె వ్యాఖ్యలు.. క్రమశిక్షణ కమిటీ ముందు హాజరైన మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తన కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఎదుట ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా తన కుమార్తె చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తన కుమార్తె అయినంత మాత్రాన.. ఆమె వ్యక్తిగత అభిప్రాయాలకు మరొకరు రాజకీయంగా బాధ్యత వహించాలనడం సముచితం కాదని స్పష్టం చేశారు. సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేయడం సహజ న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై, పార్టీ క్రమశిక్షణా నియమావళిపై తనకు సంపూర్ణ గౌరవం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలు, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఈ అంశంలో తన ప్రమేయం లేదని గుర్తించాలని కమిటీకి ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో తనకు జారీ చేసిన నోటీసును ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా క్రమశిక్షణా కమిటీని మంత్రి కొండా సురేఖ కోరారువరంగల్ జిల్లా గీసుకొండలో బుధవారం మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఆమె అభిమానులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె కుమార్తె సుస్మితా పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుస్మిత మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో పరకాల నుంచి తాను బరిలో దిగుతానని ప్రకటించారు. పార్టీ అధిష్ఠానం తనకు టికెట్ ఇవ్వకున్నా.. ఇండిపెండెంట్‌గా బరిలో దిగుతానని వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. సుస్మిత వ్యాఖ్యలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో సుస్మితా పటేల్ వ్యాఖ్యలపై పార్టీ అధిష్ఠానం సీరియస్ అయింది. పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్.. ఈ అంశంపై నివేదిక ఇవ్వాలని పీసీసీని కోరింది. అలాగే క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి కూడా స్పందించారు. దీనిపై మంత్రి కొండా సురేఖను వివరణ కోరతామని అన్నారు. ఈ నేపథ్యంలో గురువారం క్రమశిక్షణ కమిటీ ముందు కొండా సురేఖ హాజరై.. వివరణ ఇచ్చారు.

# మంత్రి పొంగులేటి భారీ అవినీతి

## చర్చకు సవాల్ చేసిన బిజెపి నేత

## అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి కోసం ఎదురుచూపు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భారీ అవినీతికి తెరలేపారని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మంత్రి అవినీతికి సంబంధించి అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని, హౌస్ కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతిపై చర్చకు సిద్ధమా? అంటూ మంత్రి శ్రీనివాస రెడ్డికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం సవాల్ చేశారు. తన సవాల్‌ను స్వీకరిస్తే అసెంబ్లీ మీడియా పాయింట్‌కు రావాలని కోరారు. ఈ మేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌కు ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేరుకున్నారు. ఈ సందర్భంగా తన సవాల్‌పై చర్చకు రావాలని మంత్రిని ఏలేటి మరోసారి డిమాండ్ చేశారు. తాను మధ్యాహ్నం 2 గంటల వరకు ఇక్కడే ఉంటానని, శ్రీనివాస రెడ్డి రావాలని డెడ్ లైన్ విధించారు. ఈ సందర్భంగా భూభారతి, 22ఏలో అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఫీనిక్స్, రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థలకు భూ బదలాయింపులు జరిగాయని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రజల భూములను లాక్కున్నారని మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. పొంగులేటి వచ్చి వివరణ ఇచ్చే వరకు తాను కదిలేది లేదని తేల్చి చెప్పారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి వివరణ ఇస్తారా? లేక పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇస్తారా? అంటూ సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌కు ఎవరొచ్చినా సరే తన వద్ద ఉన్న ఆధారాలను అందిస్తానని మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువు

## ప్రతిరోజూ ఎక్కడో ఓచోట నేరాలు

## బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు

**హైదరాబాద్,**

రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు ధ్వజమెత్తారు. ఎక్కడ చూసినా ఏదో మూల ప్రతిరోజు నేరాలు జరుగుతున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాంతిభద్రతలను గాలికొదిలేశారని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమతో కలిసి మాట్లాడారు. ఒక్క ఇంట్లోనే ఆరుగురు మహిళలు హత్యకు గురయిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురిం చిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని వారు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు మళ్లీ వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో డ్రగ్స్, గంజాయి, మద్యం వల్ల యువత బలైపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చదువు చెప్పే టీచర్‌కు విద్యార్థుల నుంచి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కరీంనగర్ లో పట్ట పగలు జ్యువెల్లరీ షాప్ లో దొంగతనం, కేంద్ర మంత్రి కుమారుడు యువతిపై అసభ్యప్రవర్తన, విచ్చలవిడిగా డ్రగ్స్ విక్రయాలు తదితర ఘటనలు ప్రజలను కలవరపాటుకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ షీ టీమ్స్ ఏర్పాటు చేసి మహిళలకు భద్రత కల్పించారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యాపారాలపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదని వెల్లడించారు. డ్రగ్స్ అరికట్టడంలో ఈగల్ ఫోర్స్ పని చేస్తుందా ? ఈగలు కొడుతుందా అనే అనుమానం వస్తోందని విమర్శించారు. కొండమ్మలెపల్లిలో ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్య వెనుక డ్రగ్స్ మాఫీయా హస్తంపై విచారణ చేయాలని, ఈ హత్య వెనుక ఏమైనా కుట్ర ఉందా అనే కోణంలో విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

# వందేమాతరంపై రాజకీయ వివాదం

## కాంగ్రెస్ తీరును ఎండగట్టిన బిజెపి

## కొత్త ముస్లింలీగ్ పార్టీ అంటూ నితిని నబీన్ విమర్శలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

జాతీయ గేయం 'వందే మాతరం' విషయంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య రాజకీయ వివాదం మరింత ముదిరింది. పార్టీ కార్యక్రమాల్లో వందే మాతరంలోని తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలన్న తమ 1937 నాటి నిర్ణయానికే కట్టుబడి ఉంటామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. మరోవైపు కాంగ్రెస్ నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుబట్టింది. ఈ నిర్ణయం ఆ పార్టీ దేశభక్తి, దేశం పట్ల విధేయతపై ప్రశ్నలు లేవనెత్తు తోందని ఆరోపించింది. వందేమాతరం తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని నిర్ణయించిన కాంగ్రెస్‌పై భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తీవ్ర విమర్శలు చేశారు. ఓట్ల కోసం కాంగ్రెస్ 'కొత్త ముస్లిం లీగ్'గా మారిందని ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో తీవ్రస్థాయిలో స్పందించారు. వందేమాతరాన్ని అవమానించడం దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను అవమానించడమేనని మండిపడ్డారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ బుధవారం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన తప్పుబట్టారు. 1937లో కాంగ్రెస్ తీసుకున్న తీర్మానాన్ని అనుసరించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. ఇకపై పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని స్పష్టం చేసింది. ఆగస్టు 15న కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో వందేమాతరం పూర్తి రూపాన్ని ఆలపించే విషయంలో చోటుచేసుకున్న వివాదాన్ని నబీన్ పరోక్షంగా ప్రస్తావించారు. వందేమాతరంపై తన వైఖరిని కాంగ్రెస్ తీర్మానం రూపంలో అధికారికం చేసిందన్నారు. ఓటు బ్యాంకు కోసం దేశ ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ పదేపదే తాకట్టు పెడుతోందని ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ సమర్థన కాదని, ఓటు బ్యాంకు రాజకీయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది మాట్లాడుతూ.. వందే మాతరం విషయంలో కాంగ్రెస్ వైఖరి ఆ పార్టీ దేశభక్తి, దేశం పట్ల విధేయతపై ప్రశ్నలు లేవనెత్తుతోందని విమర్శించారు. స్వాతంత్ర్య ఉద్యమానికి తామే వారసులమని చెప్పుకునే కాంగ్రెస్ ఇప్పుడు జాతీయ గేయాన్ని పూర్తిగా గౌరవించేందుకు ఎందుకు సిద్ధంగా లేదని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగం, పార్లమెంట్, దేశం కంటే పార్టీ నిర్ణయానికే కాంగ్రెస్ ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. పలువురు బీజేపీ నేతలు కాంగ్రెస్‌ను తీవ్ర పదజాలంతో విమర్శించారు. కాంగ్రెస్ తీరు చారిత్రక ముస్లిం లీగ్ వైఖరిని గుర్తుకు తెస్తోందని, ఆ పార్టీ కొత్త ముస్లిం లీగ్‌గా మారిందని ఆరోపించారు. 1931లో వందే మాతరం పూర్తి రూపంపై ముస్లిం లీగ్ అభ్యంతరాలు వ్యక్తం చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ప్రస్తుత కాంగ్రెస్ నిర్ణయం కూడా అదే తరహా మొండితనాన్ని ప్రతిబింబిస్తోందని బీజేపీ విమర్శించింది.

# తెలంగాణలో దోపిడీ పాలన సాగుతోంది

## నిషేధిత జాబితాకు పొంగులేటిదే బాధ్యత

## పొంగులేటి వెంటనే రాజీనామా చేయాలి

## బిజెపి ఎంపి లక్ష్మణ్ డిమాండ్

**న్యూఢిల్లీ,**

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఎవరు చెప్తే భూములను నిషేధిత జాబితాలో పెట్టారో మంత్రి పొంగులేటి చెప్పాలన్నారు. తెలంగాణలో ప్రజాపాలన లేదని.. దోపిడి పాలన ఉందని విమర్శించారు. భూదందాలు చేస్తూ ప్రజల భూములను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో చేరిందన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా నడిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పడం సిగ్గు చేటని ఎంపీ అన్నారు. అధికారులను బాధ్యులుగా చేయడం కాదని.. దీనికి ఆదేశించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 22 ఏ జాబితాను బహిర్గతం చేయాలన్నారు. ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 22 ం భూములపై సీబీఐ విచారణకు ఆదేశించాలని.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. భూములు నిషేధిత జాబితాలో పెట్టారని స్వయంగా మంత్రి కోమటిరెడ్డి బహిరంగ వ్యాఖ్యలు చేశారని అన్నారు. తెలంగాణలో భూముల పేరుమీద కుంభకోణాలు, సెటిల్మెంట్, దందాలు బయట పడుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో భూములు కాజేయాలని చూస్తే రేవంత్ రెడ్డి పీసీసీగా ఉండి పోరాటం చేశారని.. భూములు కాపాడుతామని చెప్పారని గుర్తుచేశారు. ధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రేవంత్ అన్నారని లక్ష్మణ్ తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో 22 లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో అంటే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలోకి నెట్టిందని విమర్శించారు. వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని మంత్రులు దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రజల ఆస్తులు భద్రంగా ఉండాలంటే ఆర్మీని దింపాలని ఇటీవల హైకోర్టు వ్యాఖ్యలు చేసిందన్నారు. ఎవరి ఇళ్లు ఎప్పుడు నిషేధిత జాబితాలోకి వెళ్తుందో అని ప్రజలు భయపడుతున్నారని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

# సిక్కు వ్యతిరేక అల్లర్ల నిందితుడు జైలులోనే సజ్జన్ కుమార్ మృతి

**న్యూఢిల్లీ,**

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్ (80) కన్నుమూశారు. ఢిల్లీలోని తీహార్ జైల్‌లో ఉన్న ఆయనను గురువారం సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆయన మరణించినట్టు వైద్యులు తెలిపారు. సజ్జన్ మృతికి గల కారణాలు ఆసుపత్రి వర్గాలు ఇంకా వెల్లడించాల్సి ఉంది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 1984లో సిక్కు మతస్తులైన తన బాడీ గార్డుల చేతిలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఆ తరువాత ఢిల్లీ సహా ఉత్తరాదిన పలు ప్రాంతాల్లో సిక్కులపై భారీ స్థాయిలో మూక దాడులు జరిగాయి. ఇందుకు సంబంధించి కొన్ని కేసుల్లో సజ్జన్ కుమార్ దోషిగా తేలారు. ఈ దాడుల్లో సిక్కుల వ్యాపారాలు, నివాససముదాయాలపై దాడులు జరిగాయి. అనేక మంది కన్నుమూశారు. అధికారిక గణాంకాల ప్రకారం, నాటి దాడుల్లో 3 వేల పైచిలుకు మంది కన్నుమూశారు. పలామ్ కాలనీ ఏరియాలో జరిగిన ఐదుగురి హత్య ఉదంతంలో ఢిల్లీ హైకోర్టు సజ్జన్ కుమార్‌ను 2018లో దోషిగా తేల్చింది. యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఆ తరువాత ఢిల్లీ సారస్వత్ నగర్‌లో ఇద్దరు సిక్కుల హత్య కేసులో ఢిల్లీ హైకోర్టు 2025లో యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. అయితే, ఢిల్లీలోని జనక్‌పురి, వికాస్‌పురి ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక ఘటనల కేసులో మాత్రం సజ్జన్ పాత్రను నిరూపించే ఆధారాలు లేకపోవడంతో కోర్టులో విముక్తి లభించింది.

# హిమ్మత్‌నగర్ పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

**వీణవంక, ఆగస్టు 20 (అక్షర కలం):**



వీణవంక మండలం హిమ్మత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై ఏఎన్ఎం రాజేశ్వరి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులకు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవడంపై ప్రాక్టికల్‌గా శిక్షణ ఇచ్చారు. చేతులు సక్రమంగా కడుక్కోకపోవడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, వ్యాధులపై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని వారు తెలిపారు. పాఠశాలలో ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థుల వివరాలను , ఆశా కార్యకర్త సరిత సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోనె సత్యం, ఉపాధ్యాయుడు వేణు, అంగన్‌వాడీ టీచర్లు లావణ్య, స్వరూప విద్యార్థులు పాల్గొన్నారు.

అక్షరకలం

# సఖి కేంద్రంలో సిబ్బంది కొరత భద్రతపై ఆందోళన

**గద్వాల్ టౌన్ అక్షర:కలం**

వరకట్న వేధింపులకు గురైన మహిళలు, బాల్యవివాహాల బాధితులు, పోక్సో కేసుల్లోని బాలికలకు రక్షణ, బాధిత మహిళలు,బాలికలను రక్షణ కల్పించడంతో పాటు వైద్య, న్యాయ సహాయం, కౌన్సెలింగ్ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సఖి వన్‌స్టాప్ సెంటర్‌లో భద్రతా లోపాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. గద్వాల్‌లోని సఖి కేంద్రం నుంచి రెండు నెలల కింద ఓ మహిళ గోడ దూకి బయటకు వెళ్లిపోయిన ఘటన తాజాగా వెలుగులోకి రావడంతో కేంద్రం భద్రతా ఏర్పాట్లపై చర్చ జరుగుతోంది.గట్టు మండలానికి చెందిన ఓ మహిళ గతంలో అదృశ్యమవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆమెను గుర్తించి, రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో గద్వాల్‌లోని సఖి కేంద్రానికి అప్పగించినట్లు సమాచారం. అయితే సఖి కేంద్రంలో ఉన్న సమయంలోనే సదరు మహిళ గోడ దూకి బయటకు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది.

**సిబ్బంది కొరత.. పర్యవేక్షణ లోపం?**

వరకట్న వేధింపులకు గురైన మహిళలు, బాల్యవివాహాల బాధితులు, పోక్సో కేసుల్లోని బాలికలకు రక్షణ, వైద్య, న్యాయ



సహాయం, కౌన్సెలింగ్ అందించాల్సిన సఖి కేంద్రంలో భద్రత అత్యంత కీలకం. అయితే కేంద్రంలో సిబ్బంది కొరత, పర్యవేక్షణ లోపాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సఖి కేంద్రంలో ముగ్గురు సెక్యూరిటీ సిబ్బంది ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఒక్కరితోనే భద్రతా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ముగ్గురు సెక్యూరిటీ సిబ్బంది ఉన్న సమయంలోనే బాధితురాలు కేంద్రం నుంచి బయటకు వెళ్లిపోయిన ఘటన చోటుచేసుకోగా.. ప్రస్తుతం ఒక్క సెక్యూరిటీ సిబ్బందితో కేంద్రాన్ని నిర్వహిస్తుండటంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

**భద్రతపై అధికారులు దృష్టి సారించాలి**

బాధితులకు రక్షణ కల్పించాల్సిన కేంద్రంలోనే భద్రతా లోపాలు ఉంటే భవిష్యత్‌లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సిబ్బంది కొరతను వెంటనే అధిగమించడంతో పాటు సీసీ కెమెరాలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, రాత్రి వేళ భద్రతా పర్యవేక్షణ తదితర అంశాలను ఉన్నతాధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది. బాధిత మహిళలు, బాలికలకు సురక్షిత వాతావరణం కల్పించాల్సిన సఖి కేంద్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

**సునంద బీడబ్ల్యూఓ వివరణ:**

సఖి కేంద్రంలో ఖాళీగా ఉన్న కౌన్సిలర్, ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది పోస్టుల భర్తీ కోసం పైస్థాయికి సమాచారం పంపించామని, నోటిఫికేషన్ విడుదలైన వెంటనే నియామకాలు చేపడతామని బీడబ్ల్యూఓ సునంద తెలిపారు. అప్పటివరకు భద్రత కోసం ఎస్పీకి ఒక గార్డును కేటాయించాలని లేఖ రాశారని ఆమె వివరించారు.


# నిరాదరణకు గురైన వృద్ధ దంపతులపై విచారణ



**కరీంనగర్, ఆగస్టు20 ( అక్షర కలం ):**

కుమారులు పట్టించుకోకపోవడంతో దీనస్థితిలో ఉన్న వృద్ధ దంపతులను స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు చేరదీసి వెలిచాల గ్రామంలోని స్పందన వృద్ధాశ్రమంలో చేర్పించిన ఘటనపై జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు స్పందించారు. కిసాన్‌నగర్‌కు చెందిన గన్నులక్ష్మి--మోహన్ దంపతుల పరిస్థితిపై మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి విచారణకు ఆదేశించారు.వృద్ధ దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొంతకాలంగా చిన్న కుమార్తె వద్ద ఉన్న వారు ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో మంథనిలోని చిన్న కుమారుడి వద్దకు వెళ్లారు. అక్కడ నెలరోజుల పాటు చికిత్స పొందిన అనంతరం చిన్న కుమారుడు వారిని ఆటోలో కరీంనగర్‌కు పంపించినట్లు అధికారులు తెలిపారు. కరీంనగర్‌లో ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆటో డ్రైవర్ వారిని జీజీహెచ్‌లో వదిలివెళ్లాడు. ఆసుపత్రి వరండాలో వర్షంలో ఉన్న వారిని చూసిన స్థానికులు మీడియాకు సమాచారం అందించారు.అనంతరం స్థానికంగా ఉన్న పెద్ద కుమారుడిని ఆసుపత్రికి పిలిపించగా, తాను అద్దె ఇంట్లో ఉంటున్నానని, తల్లిదండ్రులను పోషించే ఆర్థిక స్థోమత లేదని తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనపై తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టం ప్రకారం పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి తెలిపారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసులను పరిష్కరించేలా దృష్టి సారించాలి : పోలీస్ కమిషనర్




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

సెప్టెంబర్ 12 న జాతీయ లోక్ అదాలత్‌ను దృష్టిలో ఉంచుకుని పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులను గుర్తించి, సంబంధిత పక్షాలతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...లోక్ అదాలత్ ద్వారా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు రాజీకి అవకాశం ఉన్న కేసులను ఇరుపక్షాల సమ్మతితో స్నేహపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.పోలీస్ అధికారులు తమ పరిధిలోని కేసులను సమీక్షించి, లోక్ అదాలత్‌కు పంపించేందుకు అర్హత ఉన్న కేసులను గుర్తించాలని సూచించారు. సంబంధిత ఫిర్యాదుదారులు, నిందితులు మరియు ఇతర పక్షాలకు లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.పెండింగ్ కేసుల పరిష్కారంలో న్యాయ సేవా సంస్థలతో సమన్వయం చేసుకుంటూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీ మహేష్, నరసింహారావు, సిఐ సర్వయ్య పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్



**అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 20 :**

నంగునూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి మండల పరిషత్ సూపరిండెంట్ గా పనిచేసిన ఆయన పదోన్నతి పై ఎంపీడీవోగానియమితులయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ మండల అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. పేదలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.

# ఇల్లందు రైలు ప్యాసింజర్ పునరుద్ధరణ కోసం కంచర్ల శ్రీనివాసరావు ఈనెల 22 నుండి నిరాహార దీక్ష.




**ఇల్లందు న్యూస్:-**

ఇల్లందుకు పట్టణానికి చెందిన రజక సంఘం రాష్ట్ర నాయకుడు కంచర్ల శ్రీనివాసరావు ఇల్లందు ప్యాసింజర్ రైలు పునరుద్ధరణ కోసం ఈనెల 22 -8-26 నుండి 25 -8-2026 వరకు పాత బస్టాండ్ సెంటర్లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు మద్దతు పలకాలని సంఘీభావం తెలపాలని గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 130 సంవత్సరాల చరిత్ర గల ఇల్లెందు బొగ్గు గనులకు పుట్టినిల్లు ఇల్లందు పరిస్థితి రాను రాను దయనీయంగా తయారవుతుందని, అన్నారు. ప్రతినిత్యం దూర ప్రాంతాలకు వెళ్లేవారు మహబూబాబాద్ ఖమ్మం కారేపల్లి గాంధీ పురం కొత్తగూడెం ప్రాంతాలకు వెళ్లి రైలు ఎక్క వలసిన పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రిలే నిరాహార దీక్ష అనంతరం సికింద్రాబాద్ రైల్వే అధికారులను సింగరేణి అధికారులను కేంద్ర మంత్రులను కలిసి ఇల్లందు రైలు పునరుద్ధరణకై ప్రతిపత్రాలు అందజేసి రైలు సాధన కమిటీ ఏర్పాటు చేసి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని ఆయన పేర్కొన్నారు. తను చేపట్టబోయే నిరాహార దీక్ష శిబిరానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు వాణిజ్య వ్యాపారస్తులు పోలీస్ రెవెన్యూ మున్సిపల్ అధికారులు మున్సిపల్ పాలకవర్గం గ్రామపంచాయతీలో పాలకవర్గాలు చేతివృత్తుదారులు కార్మిక సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు విద్యాసంస్థల పెద్దలు అన్ని కుల సంఘాల నాయకులను పేరుపేరునా ఆహ్వానిస్తున్నానని నాలుగు రోజుల ఈ దీక్షను విజయవంతం చేసేందుకు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలపాలని ఆయన కోరారు.

బొగ్గుట్ట లో (ఇల్లందు) బొగ్గుపుట్టినప్పటి నుండి బొగ్గుట టు కారేపల్లి జంక్షన్ వరకు బ్రిటీష్ పాలననుండి ఇటీవల వరకు ప్యాసింజర్ రైలు నడిచేదని, దీంతో ప్రజలు అటు హైదరాబాద్, ఖాజీ పేట్ ఇటు విజయవాడ, ఇతర ప్రాంతాలవరకు వెళ్ళేవారని తెలిపారు.ఇల్లందులో బొగ్గునిక్షేపాలు దగ్గర పడుతుండడంతో ఇల్లందు టు కారేపల్లి జంక్షన్ వరకు నడిచే ప్యాసింజర్ రైలును రద్దు చేశారు. దీంతో ప్రజలు వివిధ పార్టీల వారు అనేక సంవత్సరాల పాటు పోరాటాలు, రాస్తారోకోలు, ధర్నాలు, ముట్టడిలు, నిరసన ప్రదర్శనలు, అనేకం చేసినప్పటికి ఫలితం లేకుండపోయింది. ఇల్లందు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, గెలిచిన ఇల్లందు శాసన సభ్యులు,సభ్యురాలు చిత్తశుద్ధితో పోరాటం చేయక పోవటంతోనే రైలు ను పునరిద్దుంచుకోకపోయామని ఇల్లందు పట్టణ, నియోజక ప్రజలు వాపోతున్నారు.రైలు రద్దు అయినప్పటినుండి నిరంతరం పోరాటం చేస్తే ఎప్పటికైన రైలు తిరిగి ప్రారంభమయ్యేదని,ఈ నేపథ్యంలో అదృష్టవశాత్తు మన రాష్ట్రానికి కేంద్ర క్యాబినెట్ మంత్రిగా కిషన్ రెడ్డి వున్నారు. వీరి ద్వారా రైలు పునరుద్దరణ కోసం రీప్రజెంటేషన్ చేయాలని మన ఇల్లందులో వున్న కొంతమంది నాయకులకు, పార్టీల వారికి పైరవీలు, స్వంత లాబాలు కావాలే తప్ప ప్రజాప్రయోజనాలు అవసరం పై పట్టింపు లేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారని తెలిపారు.నియోజకవర్గ పట్టణ, బిజెపి నాయకులు రైలు పునరుద్దణ కోసం చిత్తశుద్దితో వివిధ పార్టీలను, ప్రజలను, కులసంఘాలను, ప్రజాసంఘాలను కలుపుకొని నడుం కడితే రైలు పునరుద్దరణ సాధ్యం కావచ్చునని తెలిపారు.ఈ క్రమములో ఈనెల 22నుండి పాత బస్టాండ్ లో రైలు సాధనకోసం రిలే నిరాహారా దీక్ష చేపడుతున్న కంచర్ల శ్రీనుకు పార్టీలకు అతీతంగా, వివిధ పార్టీలవారు, కులసంఘాలు, ప్రజాసంఘాలు పూర్తి మద్దతుగా సంఘీభావం తెలుపుదాం.

# 22ఏ నిర్ణయంపై ప్రభుత్వాన్ని నిలదీసిన గొంగళ్ల రంజిత్

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**




ప్రజల ఆస్తులను దోచుకునేందుకే ప్రభుత్వం 22ఏ నిషేధిత జాబితా తీసుకొచ్చిందని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు గొంగళ్ల రంజిత్ ఆరోపించారు.గురువారం మీడియాతో మాట్లాడుతూ, ప్రైవేట్ ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.22ఏ వ్యవహారంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో మంత్రులు భిన్న ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. తప్పు జరిగిందని ప్రభుత్వం చెబితే బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.22ఏ కారణంగా సామాన్య ప్రజలకు అన్యాయం జరిగితే తెలంగాణ రక్షణ సేన సహించబోదని, బాధితుల తరఫున పోరాటం చేస్తామని గొంగళ్ల రంజిత్ హెచ్చరించారు. ఈ వ్యవహారంపై పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్య, వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట : మంత్రి పొంగులేటి

**- రూ.1.83 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**- రూ.40 లక్షలతో కమ్యూనిటీ హాల్‌కి శంకుస్థాపన, రూ.1.43 కోట్లతో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం**



**అక్షర కలం/ ఖమ్మం సత్తుపల్లి :**

సత్తుపల్లి మున్సిపాలిటీ : ప్రజారోగ్యం, విద్యారంగాల బలోపేతానికి తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యమిస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ. 1.83 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... పట్టణ పేదలకు నాణ్యమైన ఉచిత ప్రాథమిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీఆర్ నగర్‌లో రూ. 1.43 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని ప్రారంభించినట్లు చెప్పారు.అలాగే శివసాయి నగర్‌లో రూ. 40 లక్షల నిధులతో నిర్మించనున్న మల్టీపర్పస్ మున్సిపల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజల సామాజిక కార్యకలాపాలకు, శుభకార్యాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ 21 ఫిట్ లో నిర్మాణం చేయాలని కోరిన సర్పంచ్ రమేష్ బాబు.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**




తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చే పడుతున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల ను గతంలోనే 21 ఫిట్ లో కట్టాలని సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు ప్రజావాణి కార్యక్రమం లో స్థానిక ఎమ్మార్వో ను కోరటంతో రెవిన్యూ అధికారులు 21 ఏరియాలోని సింగరేణి , ఫారెస్ట్ స్థలలను గురువారం పరిశీలించారు, ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ను 21 ఫిట్ లో నిర్మించాలని మొదటి నుండి ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, ఎక్కడైతే స్కూల్ నిర్మించాలని ప్రభుత్వం చేపట్టిందో అక్కడ వివాద స్థలం కావడంతో స్కూల్ నిర్మాణం ఆగిపోయిందన్నారు. 21 ఫిట్ లో సరైన స్థలం ఉందని పలుసార్లు ఎమ్మార్వోలను కలిసి వినతిపత్రం అందించానని ప్రజావాణిలో తన విజ్ఞప్తి మేరకు గురువారం స్థలం పరిశీలనకు వచ్చిన అధికారులకు ఈ స్థలం విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, మెయిన్ రోడ్డుకి అతి సమీపంలోని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేయబడితే బాగుంటుందని పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి కోరడం జరిగిందని ఆయన తెలిపారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలపై ఆర్జేడీ సోమిరెడ్డి పర్యవేక్షణ

మహమ్మదాబాద్, ఆగస్టు 20. అక్షర కలం : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత పెంచి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయాలని పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు సోమిరెడ్డి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులుగా నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో భాగంగా గురువారం మహమ్మదాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రాథమిక స్థాయి సమావేశాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో ముచ్చటించిన ఆర్జేడీ.. పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులు అన్ని రకాల సామర్థ్యాలను సాధించేలా బోధనలో వినూత్న పద్ధతులను అవలంబించాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.

# రాజీవ్‌గాంధీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

గండీడ్. ఆగస్టు 20 అక్షర కలం : మాజీ ప్రధానమంత్రి, దివంగత రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను గండీడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. దేశ అభివృద్ధికి రాజీవ్‌గాంధీ అందించిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగుల అనంత లక్ష్మారెడ్డి, పీసీసీ సభ్యుడు నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జితేందర్‌రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ ఆర్.భగవంతు రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ దేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు నడిపించడంలో కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. యువతకు ప్రాధాన్యం కల్పిస్తూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదన్నారు.



యువతకు స్ఫూర్తిదాయకం

రాజీవ్‌గాంధీ ఆలోచనలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని నాయకులు అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, సాంకేతిక రంగాల పురోగతి, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలకు ఆయన ప్రాధాన్యం ఇచ్చారని గుర్తు చేశారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్న ఆయన సంకల్పాన్ని నేటి తరం కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. రాజీవ్‌గాంధీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు.

# నేరాల కట్టడికి పకడ్బందీ నిఘా!

మహబూబ్ నగర్. భూత్పూర్. ఆగస్టు 20 అక్షర కలం : నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టడంతోపాటు నమోదైన కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నాణ్యమైన ఆధారాలతో నిందితులకు శిక్షలు పడేలా పోలీసులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ డి.జానకి సూచించారు. పెండింగ్ కేసులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా ప్రతి కేసు దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం కలిగేలా బాధ్యతాయుతమైన, ప్రజానుకూల పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. భూత్పూర్ సర్కిల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన వార్షిక తనిఖీలో ఎస్పీ పాల్గొని సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల పరిస్థితి, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలను సమీక్షించారు. పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసుల వివరాలను పరిశీలించి, దర్యాప్తు ఏ దశలో ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు.



దర్యాప్తులో నాణ్యత కీలకం

ఇన్‌స్పెక్టర్ స్థాయిలో దర్యాప్తు చేస్తున్న కేసులను దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఎస్పీ సూచించారు. ప్రతి కేసులో ఆధారాలను పకడ్బందీగా సేకరించి, న్యాయస్థానంలో కేసు సమర్థంగా నిరూపించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కేసుల దర్యాప్తులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు.

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, కేసుల వారీగా పురోగతిని సమీక్షించాలని తెలిపారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో క్రమం తప్పకుండా నేర సమీక్ష సమావేశాలు నిర్వహించి, ఆయా ప్రాంతాల్లో నమోదవుతున్న నేరాల తీరును విశ్లేషించాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా నేరాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే వాటిని అడ్డుకునే విధంగా పోలీసింగ్ ఉండాలని ఎస్పీ స్పష్టం చేశారు. పాత నేరస్తులు, రౌడీషీటర్లు, అనుమానితుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# సవాళ్లను స్వీకరిస్తేనే ప్రజలు ఆదరిస్తారు !

సవాళ్లను స్వీకరించకుండా..సమస్యలను పరిష్కరించకుండా ఎల్లకాలం పాలన సాగించడం సాధ్యం కాదు. ముఖ్యంగా ప్రజల ఆకాంక్షలను పట్టించుకోకపోతే ప్రజలు నిరంతరాయంగా ఓటేస్తారని అనుకోవడం కూడా పొరపాటే. ఈ దేశంలో మహామహులను ఓడించిన చరిత్ర ఉంది. భారతీయ జనతాపార్టీ కూడా ఇప్పుడు అదే కోవలోకి వస్తుంది. ఇటీవల ఎర్రకోట మీదుగా ప్రధాని మోడీ చేసిన ప్రసంగంలో మహిళా రిజర్వేషన్ల గురించి ప్రస్తావించారు. దీనిపై ఎప్పుడో పార్లమెంట్ ఆమోదించినా, మళ్లీ ప్రధాని పదేపదే అదే విషయం ప్రస్తావిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇప్పుడున్న 542 లోక్‌సభ సీట్లకు మహిళా రిజర్వేషన్లు ప్రకటిస్తే ఎవ్వరికీ అభ్యంతరం ఉండకపోవచ్చు. ఎందుకంటే ఒకే సమస్యలను పదేపదే ఎత్తి చూపడం ద్వారా ప్రజల్లో కూడా విసుగు తెప్పిస్తుంది. ఇకపోతే డీలిమిటేషన్ కూడా రాజకీయ లబ్ధికోసమే తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు. ఈ క్రమంలో ఈ రెండు విషయాల్లో మొన్నటి పార్లమెంట్ సమావేశాల్లో గట్టెక్కించాలనుకున్న మోడీ ద్వయం వ్యూహం బెడిసి కొట్టిందనే చెప్పాలి. ఈ క్రమంలో త్వరలోనే యూపి, పంజాబ్ ఎన్నికలు రాబోతున్నాయి. ఇందుకోసమేనా అన్నట్లుగా బిజెపి కూడా కొత్త కార్యవర్గాన్ని ప్రకటించు కుంది. కొత్తగా కొందరిని పార్టీలోకి తీసుకున్నారు. పార్టీని బలోపేతం చేయడం ద్వారా ముందుకు సాగాలని బిజెపి చూస్తోందనడానికి ఈ కూర్పు నిదర్శనంగా చూడాలి. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు, బంకీపూర్ సహా మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నిక ఫలితాల తీరుతెన్నుల తర్వాత భారతీయ జనతా పార్టీ, కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలిలో మార్పు వచ్చింది. అయితే ఇది చెప్పకోదగ్గ రీతిలో లేదు.

ఎందుకంటే ప్రజలు ఆశిస్తున్నది ఇది కాదు. వారు కోరుకుంటున్నది ఇలాంటి మార్పులు కావు. సమాజంలో వస్తున్న మార్పులపై స్పందించాల్సిన అవసరం ఉంది. దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువత, విద్యార్థుల్లో ఆలోచనలు మారుతున్నాయి. జన్ జడ్, యువతతో సంబంధాలను ఎలా మెరుగుపరుచుకోవాలన్న ఆలోచనలకు అనుగుణంగా బిజెపిలో మార్పు కనిపించడం లేదు. పన్నెండేళ్ల క్రితం భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన అనంతరం చోటుచేసుకున్న పరిణామాల ప్రభావం గురించి చర్చించడం లేదని అనిపిస్తోంది. ఎందుకంటే యువత, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి. ఈ పన్నెండేళ్ల కాలంలో కేంద్రంలో మోదీ నాయకత్వంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ దేశంలో అనేకానేక సంస్కరణలు తీసుకుని వచ్చింది. మౌళికరంగంలో అనేక మార్పులు తెచ్చింది. దేశంలో అభివృద్ధిని పరుగులు పెట్టించింది. రోడ్డు, రైల్వే రంగాల్లో అనూహ్య మార్పులు వచ్చాయి. ఎన్నడూ ఊహించని విధంగా పురోభివృద్ధి కనిపిస్తోంది. అయితే విమానయానరంగం అందనంత ఎత్తులో ఉంది. తిరుపతికి వెళ్లాలంటే భయపడే స్థితలో విమాన టిక్కెట్ రేట్లు పెరిగాయి. విమయానయాన రంగాన్ని ప్రజలకు చేరువ చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇక అన్నింటికి మించి విద్యా,వైద్యరంగాలు నీరుగారి పోతున్నాయి. చదువుల, వైద్యం ప్రజలు భరించలేనంత భారంగా మారాయి. వీటిపై కేంద్రం దృష్టి పెట్టడం లేదు. విద్యార్థులు, యువజనుల ఆందోళనను పాలకులు పట్టించుకోవాలి. అలాకాకుండా అభిజిత్ దీప్కేకు ఆప్‌తో సంబంధాలు ఉన్నాయని వాదించడం సరికాదు. యువతలో వచ్చిన ఆందోళనలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి. వారు ఏమి కోరుకుంటున్నారో అధ్యయనం చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వం ఎంతవరకు ఆత్మ విమర్శ చేసుకుంటున్నదన్నదే ముఖ్యం. కమలం పార్టీ బాగా విస్తరించిందని, తన కాళ్లమీద తాను నిలబడిందని, ప్రపంచంలో ఎవ్వరికీ లేని కార్యకర్తల బలం ఉందని విర్రవీగితే....ప్రజలు ఊదితే వచ్చే గాలిలో కొట్టుకు పోగలరు. పార్టీ వ్యూహరచన పుణ్యమా అని ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా 14 కోట్ల మంది సభ్యులతో అవతరించిన బీజేపీ నిజానికి పటిష్టంగానే ఉందని ఒప్పుకోక తప్పదు. ఎన్నికలను అవలీలగా గెలిచేందుకు ఒక భారీ యంత్రాంగాన్నే రూపొందించుకుంది. బీజేపీకి తిరుగులేకుండా చేసేందుకు ప్రత్యర్థి పార్టీలను నయానా భయానా వశపరుచుకోవడమో, తుత్తునియలు చేయడమో చేయగలిగింది. అయినా 2024 ఎన్నికల్లో కేవలం 240 సీట్లు మాత్రమే సాధించింది. దీంతో ఎన్‌డిఎ బలంతో మళ్లీ పగ్గాలు చేపట్టింది. నిజానికి ఇదే ఓ హెచ్చరికగా బిజెపి తీసుకోవాలి. అలా కాకుండా ప్రత్యర్థులను బలహీనపరిచి ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తూ వస్తోంది. చివరకు బెంగాల్‌ను సైతం వశపరచుకుంది. తిరుగులేని శక్తిగా ఎదిగిన తర్వాత బీజేపీ అగ్ర నాయకత్వాన్ని ప్రశ్నించగల శక్తి పార్టీలో ఎవ్వరికీ లేకుండా పోయింది. మద్దతు ఇస్తున్న పార్టీల్లో టిడిపి సైతం ఎదిరించే స్థితిలో లేదు. కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం, విద్యార్థుల నిరసన ఈ పరిణామాలపై ఆత్మావలోకనం చేసుకునేందుకు ఇదో మంచి అవకాశం. దశాబ్ద కాలానికి పైగా మోదీ ఒక రాజకీయ భావజాలాన్ని అనుసరిస్తున్నారు. ఇప్పుడు కొంచెం దానినుంచి బయటకు వచ్చి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, పార్టీ జాతీయ అధ్యక్షుడితో సహా అన్ని నియామకాల విషయంలో మోడీ ద్వయం పెత్తనమే సాగుతోంది. ఇప్పుడు కొత్త కార్యవర్గ కూర్పులోనూ అదే కనిపిస్తోంది. అయితే ఇది చాలదని గుర్తించాలి. ప్రజలకు మంచి చేసుకోవడానికి ఇంకా మంచిపనులు అనేక చేయాలి. ధరలను అదుపు చేయడం మొదలు, నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాల బాట పట్టించడం ముఖ్యం.




# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన సిద్దిపేట నియోజక ఇంచార్జి పూజల హరికృష్ణ

### యువతకు పెద్దపీట వేసిన స్వర్గీయ రాజీవ్ గాంధీ

### భారత దేశ ఆధునిక సాంకేతిక పితామహుడు

**అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 20:**

స్వర్గీయ మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో కంప్యూటర్, సమాచార సాంకేతిక రంగాల అభివృద్ధికి బలమైన పునాదులు వేసిన దూరదృష్టి కలిగిన



నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు తీసుకెళ్లడంలో, కంప్యూటర్ విద్యను ప్రోత్సహించడంలో, టెలికమ్యూనికేషన్ రంగాన్ని విస్తరించడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. యువతకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, 21వ శతాబ్దపు భారతదేశాన్ని నిర్మించాలనే లక్ష్యంతో రాజీవ్ గాంధీ చేసిన కృషి నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన తీసుకొచ్చిన సాంకేతిక సంస్కరణల ఫలితంగానే భారతదేశం నేడు ఐటీ రంగంలో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిందని తెలిపారు. దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలను, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పూజల హరికృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గంప మహేందర్ రావు,పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్,ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, బొమ్మల యాదగిరి,కాలీముద్దీన్ అహ్మద్,దాస అంజన్న,డిసిసి మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, అర్బన్ మండల అధ్యక్షుడు బిక్షపతి, మైనారటీ చైర్మన్ జిల్లా రషద్,ఎర్ర మహేందర్, గాయసుద్దిన్, ఏఎంసి వైస్ చైర్మన్స్ బుస్స రాజ శేఖ ర్,పవన్,సర్పంచ్ బాలయ్య, అంజిరెడ్డి,మహేందర్ రెడ్డి,వెంకట్,మహిపాల్ రెడ్డి,జనార్దన్ రెడ్డి,ఇమ్రాన్, చోట అజమాత్,అశోక్,సుధీర్, రాములు,మల్లేశం,రేణుక,లహరి,కవిత మార్క పద్మ, రజిని, సన,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేగ నియంత్రణకు భారీ గేట్లు.. రాంపూర్ చౌరస్తాలో ఆరు గేట్ల ఏర్పాటు

**అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 20:**

జాతీయ రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించడంలో భారీ గేట్లు ఎంతగానో దోహదపడతాయని సిద్దిపేట రూరల్ సీఐ విద్యాసాగర్ అన్నారు. ముఖ్యంగా జంక్షన్ రోడ్లు, అనుసంధాన రహదారులను గుర్తించడంతో పాటు వాహనదారులను అప్రమత్తం చేసేందుకు ఇవి ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. సిద్దిపేట జిల్లా




నంగునూరు మండలం రాంపూర్ చౌరస్తాలో సిద్దిపేట హనుమకొండ జాతీయ రహదారిపై వాస్విక్ ఫౌండేషన్, జనగామ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఆరు భారీ గేట్లను రాజగోపాలపేట ఎస్సై వివేక్, స్థానిక సర్పంచ్ గోక మహిపాల్‌రెడ్డి, నాయకులు లింగంగౌడ్‌తో కలిసి సీఐ విద్యాసాగర్, ఎస్సై టీ.వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ రాంపూర్ క్రాసింగ్ వద్ద ఇటీవల కాలంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రహదారిపై ఏర్పాటు చేసిన భారీ గేట్లతో వాహనాల వేగం నియంత్రణలోకి వచ్చి ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాహనదారులు జంక్షన్ ప్రాంతాల్లో అప్రమత్తంగా వ్యవహరించి వేగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. అదేవిధంగా పోలీసుల బందోబస్తు, వాహనాల తనిఖీల సమయంలోనూ ఈ భారీ గేట్లు పోలీసులకు ఉపయోగకరంగా ఉంటాయని సీఐ విద్యాసాగర్ తెలిపారు. రహదారి భద్రత కోసం స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ తన కుమారుడి జ్ఞాపకార్థం తన సంపాదనలో 33 శాతం నిధులను సేవా కార్యక్రమాలకు కేటాయించడం ప్రశంసనీయమని పోలీసు అధికారులు కొనియాడారు. రహదారి భద్రతతో పాటు ప్రజల సంక్షేమానికి ఫౌండేషన్ అందిస్తున్న సహకారానికి పోలీసు శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ ఉపసర్పంచ్ తిరుపతిగౌడ్, నాయకులు శ్రీనివాస గౌడ్, రాకేశ్ రెడ్డి, వార్డు సభ్యులు, పలువురు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు ఘనత రాజీవ్ గాంధీదే

**రాయికల్ ఆగస్టు 20(అక్షర కలం):**

ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వామ్యం చేసేందుకు ఓటు హక్కును 21 ఏళ్ల నుండి 18 ఏళ్ళకు తగ్గించిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేనని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ



భారత రాజ్యాంగంలోని 61వ సవరణ శాసనసభ,లోక్ సభలో ఓటు వేసే వయస్సును 21 నుండి18 సంవత్సరాలకు తగ్గించేందుకు భారత రాజ్యాంగంలోని 326వ ఆదికరణ సవరణ బిల్లును 1989 మార్చి28 న ఆమోదం చేశారన్నారు. ఐటీ పితామహుడు అతిపిన్న వయసులోనే భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన గొప్ప యోధుడు,ఆధునిక భారతవానికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి తుది శ్వాస వరకు దేశం కోసమే బతికిన మహానేత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషితో పాటు కేంద్రం నుండి నేరుగా స్థానిక సంస్థలకు నిధులు అందించేందుకు మార్గం సుగమం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటి పెల్లి గంగారెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు లౌవుడియా సురేందర్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ,నాయకులు కోల శ్రీనివాస్,తంగేళ్ల రమేష్,పడిగెల రవీందర్,గన్నే రాజారెడ్డి,అచ్యుతరావు,బాపురపు నర్సయ్య,పిప్పోజి మహేందర్ బాబు,మున్ను,సుధావేణి మురళి,మరిపెల్లి శ్రీనివాస్, కటుకం రాజేశం,సామల్ల వేణు,మోహన్ రెడ్డి, లింగన్న,ఆరె శీను,కృష్ణ,భూమేష్,దీపక్,అనుమండ్ల చంద్ర తేజ,కాసవేని రాజేష్,జలపతి,పడిగెల నరసింహ,కొత్తపెల్లి అరవింద్,కటుకం సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 23 చలో హైదరాబాద్ సభ పోస్టర్ ఆవిష్కరణ

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆగస్టు 23న హైదరాబాద్‌లో నిర్వహించనున్న "చలో హైదరాబాద్" భారీ బహిరంగ సభ పోస్టర్లను అయిజ ఎమ్మార్వో జ్యోతి ఆవిష్కరించారు. ఈ




సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగుల పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత కోసం పాత పెన్షన్ విధానం (ఓపిఎస్) అవసరమని అన్నారు. అనంతరం అయిజ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల్లో కార్యక్రమంపై ప్రచారం నిర్వహించారు. జిల్లా నాయకులు మాట్లాడుతూ ఓపిఎస్ విధానంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్థిక భద్రతపై ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఆగస్టు 23న హైదరాబాద్‌లో జరిగే సభకు జోగులాంబ గద్వాల జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో ఎంపీవో మనోహర్, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రావు, ఎంఈఓ రాములు దయాల్, ఓపిఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, గౌరవ అధ్యక్షుడు బుచ్చన్న, వైస్ ప్రెసిడెంట్ పాల్వాయి లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు వీరేష్, రాధాగోపాల్, రజనీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వికాసానికి విద్య దోహదపడాలి

### విద్యాంశాల్లో జిల్లా ర్యాంక్ మెరుగుపడాలి.

### ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో బోధిస్తేనే మెరుగైన ఫలితాలు.


### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**

విద్యార్థుల వికాసానికి చదువు దోహదపడాలంటే పిల్లల మానసిక పరిస్థితులను అర్థం చేసుకుంటూ బోధించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో కలెక్టర్ పాల్గొని ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఎఫ్ఎల్ ఎన్ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, విద్యకు సంబంధించిన వివిధ అంశాలపై ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత పెరిగేలా ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టులను ప్రయోగపూర్వకంగా బోధనోపకరణాలను తయారుచేసి, ఏఐ వంటి సాంకేతికతను వినియోగించి బోధించాలన్నారు. తరగతి గదిలో విద్యార్థుల ప్రవర్తన, పాఠ్యాంశాలను అర్థం చేసుకునే తీరు గమనిస్తూ ఉండాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ చదువులో వారు రాణించేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు ఇంకా పెరగాలని, యుడైస్ లో విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పోషణ్ యాప్ లో నమోదు చేసే వివరాలు పక్కాగా ఉండాలని, ఎఫ్ఆర్ఎస్ హాజరు తప్పనిసరిగా పేర్కొన్నారు. అవసరమైన పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను నియమించామని, అన్ని విద్యాసంస్థల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. విద్యాశాఖ కార్యకలాపాలన్నీ పకడ్బందీగా జరిగేందుకు ఉపాధ్యాయులు అందరూ తమ వంతుగా సహకరించాలని, వివిధ విద్యాంశాల్లో జిల్లా ర్యాంక్ మెరుగుపడేలా తోడ్పడాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎఫ్ఎల్ఎన్ రాష్ట్ర పరిశీలకులు అభిషేక్, డిఈఓ విజయలక్ష్మి, గద్వాల ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విష్ణు, సిఆర్పి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక




## భారత్ విజయం లాంఛనమే!!

శ్రీలంకతో తొలి టెస్టులో టీమిండియా విజయం ముంగిట నిలిచింది. కానీ వరణుడిపైనే భారత్ విజయవకాశాలు ఆధారపడి ఉన్నాయి. బుధవారం ఆఖరి రోజు ఆటలో వరణుడు రెండు సెషన్ల పాటు అంతరాయం కలిగించకపోతే భారత్ విజయం లాంఛనం కానుంది. 372 పరుగుల భారీ లక్ష్య ఛేదన కోసం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీలంక నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 34 ఓవర్లలో 4 వికెట్లకు 84 పరుగులు చేసింది. క్రీజులో ధనంజయ డిసిల్వా(73 బంతుల్లో 3 ఫోర్లతో 31 నాటౌట్), సొనాల్ దినుషా(36 బంతుల్లో 4 ఫోర్లతో 25 నాటౌట్) ఉన్నారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్ రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ తలో వికెట్ తీసారు. అంతకుముందు భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 48.5 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్(69 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 66) హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. దేవదత్ పడిక్కల్(75 బంతుల్లో 6 ఫోర్లతో 44) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. శ్రీలంక బౌలర్లలో అసితా ఫెర్నాండో(4/31) నాలుగు వికెట్లు తీయగా.. ప్రబాత్ జయసూర్య(3/43) మూడు వికెట్లు పడగొట్టాడు. కేశర నువాంత ఒక వికెట్ తీయగా.. లాహిరు కుమార్ 2 వికెట్లు పడగొట్టాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 178 పరుగల భారీ ఆధిక్యం సాధించడంతో శ్రీలంక ముందు 372 పరుగుల భారీ లక్ష్యం నమోదైంది. నాలుగో రోజు ఆటలో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. యశస్వి జైస్వాల్.. మూడో బంతికే డకౌట్ కాగా.. కేఎల్ రాహుల్(35), దేవదత్ పడిక్కల్(44) వేగంగా పరుగులు చేశారు. ఈ క్రమంలో రాహుల్‌ను ప్రభాత్ జయసూర్య ఔట్ చేయగా.. పడిక్కల్(44)ను కేశర నువంత పెవిలియన్ చేర్చాడు. దాంతో భారత్ 116/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలోనే ధ్రువ్ జురెల్ ఔటైనా.. రవీంద్ర జడేజాతో(9) రిషభ్ పంత్ దూకుడుగా ఆడాడు. ఈ క్రమంలో 53 బంతుల్లో రిషభ్ పంత్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. శతకం దిశగా సాగిన పంత్(66)ను లాహిరు కుమార ఔట్ చేశాడు. పంత్ వికెట్ తర్వాత భారత ఇన్నింగ్స్ పేకమేడలా కుప్పకూలింది. అయితే మూడో సెషన్ ఆటకు ముందు వర్షం అంతరాయం కలిగించింది. ఆఖరి సెషన్‌లో భారత్ నిప్పులు చెరగడంతో శ్రీలంక 47 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. కెప్టెన్ ధనంజయ డిసిల్వా(73 బంతుల్లో 3 ఫోర్లతో 31 నాటౌట్), సొనాల్ దినుషా(36 బంతుల్లో 4 ఫోర్లతో 25 నాటౌట్) మరో వికెట్ పడకుండా నాలుగో రోజు ఆటను ముగించారు.


## ధ్రువ్ జురెల్ స్టన్నింగ్ క్యాచ్‌పై దుమారం


భారత్, శ్రీలంక మధ్య జరుగుతున్న తొలి టెస్ట్‌లో అంపైర్ల నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదమవుతున్నాయి. ఎల్బీడబ్ల్యూ, క్యాచ్‌ల విషయంలో అంపైర్లపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అంపైర్ల తీరు కారణంగానే తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక కీలక భాగస్వామ్యాన్ని నమోదు చేసిందని మూడో రోజు ఆట అనంతరం భారత స్పిన్నర్ మానవ్ సుతార్ అనడం తీవ్ర వివాదాస్పదమైంది. నాలుగో రోజు ఆటలో కేఎల్ రాహుల్ ఎల్బీడబ్ల్యూ విషయంలో అంపైర్ ఘోర తప్పిదం చేయడం.. డీఆర్ఎస్ ద్వారా అతను ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకోవడం కూడా చర్చనీయాంశమైంది. ఆఖరి సెషన్‌లో భారత ఫీల్డర్ ధ్రువ్ జురెల్ అందుకున్న లో-క్యాచ్‌పై కూడా దుమారం రేగుతోంది. శ్రీలంక ఓపెనర్ లాహిరు ఉడారా ఇచ్చిన లో- స్లిప్ క్యాచ్‌ను ధ్రువ్ జురెల్ అద్భుతంగా అందుకున్నాడు. అయితే క్యాచ్ అందుకునే క్రమంలో బంతి నేలకు తాకినట్లుగా రిప్లేలో కనిపించింది. కానీ ఫీల్డ్ అంపైర్ ఔటిచ్చాడు. ఈ నిర్ణయంపై శ్రీలంక కోచ్‌లు, ఆటగాళ్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీలంక రెండో ఇన్నింగ్స్ సందర్భంగా మానవ్ సుతార్ వేసిన 22వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ నాలుగో బంతిని లాహిరు ఉడారా డిఫెన్స్ చేయగా బంతి గల్లీ వైపు లో-క్యాచ్‌గా వచ్చింది. అక్కడే ఉన్న ధ్రువ్ జురెల్ బంతిని అద్భుతంగా అందుకున్నాడు. రిప్లేలను పరిశీలించిన అంపైర్ బంతి కింద చేతివేళ్లు ఉన్నాయని ఔటిచ్చాడు. అయితే ఈ నిర్ణయంపై లాహిరు ఉడారా అసంతృప్తి వ్యక్తం చేశాడు. అసహనంగా క్రీజును వీడాడు. ప్రస్తుతం ఈ క్యాచ్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.




## శ్రీలంక ఆటగాడి మెడకు తీవ్ర గాయం..

భారత్, శ్రీలంక మధ్య జరుగుతున్న తొలి టెస్ట్‌లో దురదృష్టకర ఘటన చోటు చేసుకుంది. మంగళవారం నాలుగో రోజు ఆటలో ఫీల్డింగ్ చేస్తూ శ్రీలంక ఫీల్డర్ దినేష్ చండీమల్ తీవ్రంగా గాయపడ్డాడు. బౌండరీ లైన్ వద్ద బంతిని ఆపే క్రమంలో అదుపుతప్పి కిందపడిపోయిన చండీమల్‌కు మెడతో పాటు కుడి భుజానికి బలమైన గాయమైంది. దాంతో అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. నాలుగో రోజు ఆట తొలి సెషన్ ఆరంభంలోనే ఈ ఘటన చోటు చేసుకుంది. కేశర నువాంత వేసిన నాలుగో ఓవర్ ఆఖరి బంతిని కేఎల్ రాహుల్.. స్వీప్ షాట్‌తో డీప్ బ్యాక్‌వార్డ్ స్క్వేర్ లెగ్ దిశగా ఆడగా.. దినేష్ చండీమల్ పరుగెత్తుకుంటూ వచ్చి బంతిని ఆపే ప్రయత్నంలో కిందపడిపోయాడు. ఈ క్రమంలో అతని కుడి భుజం బలంగా నేలకు తాకడంతో మెడకు తీవ్ర గాయమైంది. ఫిజియోలు పరీక్షించి అతన్ని ఆసుపత్రికి తరలించారు. అయితే అతని స్కానింగ్ తీయించామని, అంతర్గత గాయాలు ఏమి లేవని శ్రీలంక క్రికెట్ బోర్డు ప్రకటించింది. కంకషన్ టెస్ట్‌లో చండిమాల్ విఫలమయ్యాడని, దాంతో అతను ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడని తెలిపింది. అతని స్థానంలో పసిందు సూర్య బండార ఆడుతాడని పేర్కొంది. కంకషన్ సబ్‌స్టిట్యూట్‌కు మ్యాచ్ రిఫరీ ఆమోదం తెలిపారని తమ ప్రకటనలో స్పష్టం చేసింది. దాంతో అనూహ్య పరిస్థితుల్లో సూర్య బండార అంతర్జాతీయ టెస్ట్‌ల్లోకి అరంగేట్రం చేశాడు. అయితే తన రాకను ఘనంగా చాటుకోలేకపోయాడు. 372 పరుగుల లక్ష్య ఛేదన కోసం శ్రీలంక రెండో ఇన్నింగ్స్ ప్రారంభించగా.. సూర్య బండార(0) గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. మానవ్ సుతార్ బౌలింగ్‌లో వికెట్ల ముందు దొరికిపోయాడు. మానవ్ సుతార్‌తో పాటు సిరాజ్, ప్రసిధ్ కృష్ణ సత్తా చాటడంతో శ్రీలంక 47 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులో కెప్టెన్ ధనంజయ డిసిల్వా(24 బ్యాటింగ్), సోనాల్ దినుషా(8 బ్యాటింగ్) ఉన్నారు. భారత్ విజయానికి ఇంకా 6 వికెట్లు అవసరం కాగా.. శ్రీలంక 300 ప్లస్ రన్స్ చేయాల్సి ఉంది.




## జీ5లో స్ట్రీమింగ్ కానున్న జననాయకుడు

కోలీవుడ్ స్టార్ హీరో, ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నటించిన ఆఖరి చిత్రం 'జన నాయగన్' తెలుగులో 'జన నాయకుడు' డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ పొలిటికల్ థ్రిల్లర్ సినిమా త్వరలోనే ఓటీటీ ప్రేక్షకులను అలరించనుంది. సెన్సార్ సమస్యలు మరియు వివిధ కారణాల వల్ల పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఎట్టకేలకు జూలై 23న థియేటర్లలో విడుదలైంది. థియేట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ మూవీని ప్రముఖ డిజిటల్ ఎ÷-లాట్‌ఫామ్ జీ5 (జిఇఇ5) సంస్థ అధికారికంగా ఓటీటీలోకి తీసుకువస్తోంది. ఆగస్టు 21వ తేదీ నుంచి ఈ సినిమా జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక వెల్లడించారు మేకర్స్. తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ భాషలలో ఒకేసారి ఈ డిజిటల్ ప్రీమియర్ అందుబాటులోకి రానుంది. అయితే, హిందీ వెర్షన్ మాత్రం కొద్ది వారాల తర్వాత స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో పూజా హెగ్డే, మమిత బైజు, బాబీ డియోల్, ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించగా, అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. విజయ్ కెరీర్‌లో చివరి సినిమా కావడంతో పాటు థియేటర్లలో ఈ చిత్రాన్ని మిస్సయిన అభిమానులు ఓటీటీలో చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.





## అక్టోబర్ 2న రానున్న సందీప్ కిషన్ సిగ్మా

కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు సీఎం విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవు తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ యాక్షన్ హీస్ట్ డ్రామా 'సిగ్మా'. టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక విడుదల తేదీని ప్రకటించారు. గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన సరికొత్త పోస్టర్‌లో సందీప్ కిషన్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ఇంటెన్స్ లుక్‌లో కనికట్టు చేస్తున్నారు. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన టాలెంటెడ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, నూతన దర్శకుడి ప్రతిభకు తగ్గట్టుగా భారీ తారాగణం ఈ సినిమాలో భాగమైంది. ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు రాజు సుందరం, వర్సటైల్ యాక్టర్ సంపత్ రాజ్, శివ్ పండిట్, అన్బు దాసన్, యోగ్ జాపీ, షీలా రాజ్‌కుమార్ మరియు కిరణ్ కొండ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## ఇరుముడికి యూ/ఎ సర్టిఫికెట్

టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా సంచలన చిత్రం 'ఇరుముడి' థియేట్రికల్ విడుదలకు సర్వం సిద్ధం చేసుకుంది. దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా 'యు/ఎ' సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. అలాగే సినిమా రన్‌టైమ్‌ను రెండు గంటల ఇరవై ఐదు నిమిషాల నిడివితో లాక్ చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో రవితేజ పూర్తి భిన్నమైన, సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. మధ్యతరగతి కుటుంబసభ్యుడిగా, కూతురు పాత్రలో నటించిన బేబీ నక్షత్రాతో ఆయన సాగే అనుబంధం ఈ సినిమాకు ప్రధాన భావోద్వేగ బలంగా నిలవనుంది. ముఖ్యంగా ఆల్కహాల్ వ్యసనంతో పోరాడే ఒక మధ్యతరగతి వ్యక్తి జీవితం, భవిష్యత్తులో అయ్యప్ప దీక్షను స్వీకరించి మాల ధరించిన తర్వాత ఎలాంటి ఆధ్యాత్మిక పరివర్తన చెందుతుందనే కోణంలో ఈ కథ సాగనుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ–సూర్యాపేట–యాదాద్రి

# నో టెన్షన్... నల్గొండలోనే ఆధార్ కరక్షన్ !

## ఇక హైదరాబాద్ వెళ్లే పని లేకుండా పద్మా నగర్‌లోనే పూర్తి సేవలు

### ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

ప్రస్తుతం దేశంలో ప్రతి మనిషికి ఆధార్ చాలా ముఖ్యమని, అయితే ఆధార్ లో ఏమైనా సవరణలు, సమస్యలుంటే పరిష్కరించుకునేందుకు నల్గొండ జిల్లా కేంద్రం,హైదరాబాద్ రోడ్ లో (పద్మా నగర్,పాల కేంద్రం వద్ద) నూతనంగా "ఆధార్ సేవా కేంద్రాన్ని" ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం, హైదరాబాద్ రోడ్ లో (పద్మా నగర్,పాల కేంద్రం వద్ద) కేంద్ర యుఐడిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ఆధార్ సేవా కేంద్రాన్ని" ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లా కేంద్రంలో ఆధార్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషమని,తెలంగాణ లో ఇది 5 వ కేంద్రమని, ఈ కేంద్రం వల్ల జిల్లా ప్రజలతో పాటు,నల్గొండ మున్సిపల్




కార్పొరేషన్ ప్రజలు ఆధార్ కు సంబంధించిన ఏ సమస్య ఉన్న పరిష్కరించుకోవచ్చుని,ఈ కేంద్రం ఆదివారం కూడా తెరిచి ఉంటుందని తెలిపారు.జిల్లాలో 100 సంవత్సరాలు పైబడిన వారు 200 మంది ఉన్నట్టు జిల్లా కలెక్టర్ ద్వారా తెలిసిందని, సాంకేతిక సమస్య వల్ల వారి పుట్టిన తేదీ తప్పుగా వచ్చిందని, అయితే సంబంధిత తహసిల్దార్ల ద్వారా వారిని నల్గొండ ఆధార్ సేవా కేంద్రానికి పిలిపించి వారి పుట్టిన తేదీ,వయసు సరిచేయాలని కలెక్టర్ కు సూచించారు. పైసా ఖర్చు లేకుండా, హైదరాబాద్ వెళ్లే పని లేకుండా ఆధార్ లోని సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇది చక్కటి అవకాశమని,అందువల్ల జిల్లా ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ యుఐడిఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రంలో ఆధార్ లో ఏమైనా తప్పులు ఉంటే హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా నల్గొండ పట్టణంలోని ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రానికొచ్చి నిర్దేశించిన రుసుము చెల్లించి సవరణలు చేసుకోవచ్చని తెలిపారు. అప్పుడే పుట్టిన శిశువు మొదలుకొని ,5 సంవత్సరాల వయసు వరకు ఈ ఆధార్ సేవా కేంద్రంలో ఆధార్ కార్డు కు నమోదు చేసుకోవచ్చని, నిర్ణీత పని దినాలు, నిర్మిత వేళల్లో ఈ కేంద్రం పనిచేస్తుందని, అందువల్ల జిల్లాలోని ప్రజలు ఆధార్ సేవా కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఈడీఎం దుర్గారావు, యూఐ డి ఐ ఆధార్ సేవ కేంద్రం ఏజెన్సీ ప్రతినిధి భారతి, తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ నాగయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**అక్షరకలం దేవరకొండ**

అనారోగ్యంతో హైదరాబాద్‌లోని మమతా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేర్వాల గ్రామ సర్పంచ్ టేకులపల్లి నాగయ్యను గురువారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. నాగయ్య త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు

**--ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్**

**--జీవో నం. 97ను వెంటనే రద్దు చేయాలి**

**-- నల్లగొండలో పాలిటెక్నిక్ కళాశాలల బంద్ విజయవంతం**



**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

భారత విద్యార్థి ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై, రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా నల్లగొండలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల బంద్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన శిజీవో నం. 97 ద్వారా డిప్లమా కోర్సులను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఐటిఐ –ఏటిసి లతో అనుసంధానం చేయాలనే నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసేలా ఉందని విమర్శించారు. పాలిటెక్నిక్ అనేది ఒక ప్రత్యేకమైన సాంకేతిక విద్యా వ్యవస్థ అని, దీని ప్రమాణాలను పెంపొందించాల్సింది పోయి ఇతర ప్రాథమిక శిక్షణా కోర్సులతో కలిపి దాని ప్రాధాన్యతను తగ్గించడం సరికాదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వెంటనే పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల జీవితాలతో ఆటలాడే ఈ దుర్మార్గమైన విధానాలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరిన్ని రూపాల్లో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్, నాయకులు ముస్కు రవిందర్, నవదీప్, వేణు, భాను భరత్, కార్తీక్, మనోజ్, చరణ్ సాయి, తేజ తదితరులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్గొండలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**-- నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి**

**అక్షరకలం నల్గొండ**

భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, ఇతర నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ నవభారత నిర్మాత అని, దేశంలో ఐటీ విప్లవానికి నాంది పలకడంతో పాటు 18 ఏళ్లకే ఓటు



హక్కు కల్పించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగాల కుటుంబం వారిదని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని, పార్టీ శ్రేణులంతా ఆ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూచిన్న వయసులోనే దేశానికి నాయకత్వం వహించి దేశ అభివృద్ధి కోసం ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన రాజీవ్ గాంధీ సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఆయన ఆశయ సాధనం కోసం మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసిలు గుమ్ముల మోహన్ రెడ్డి,వంగూరి లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, బొజ్జ శంకర్ ,అల్లి సుభాష్ యాదవ్, మామిడి కార్తీక్, ఇటికాల శ్రీనివాస్, రేగట్టే లింగస్వామి గౌడ్, గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,కత్తుల కోటి, పాదం అనిల్, సంకు ధనలక్ష్మి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కె.వి.ఆర్ సతీష్, వంగాల అనిల్ రెడ్డి,కంచర్ల ఆనంద్ రెడ్డి, ముజ్జు, సిద్ధార్థతో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి గోలి పింగల్ రెడ్డి ఆర్థిక సాయం



**అక్షరకలం బిబినగర్**

గూడూరు గ్రామంలో మరణించిన బిక్షపతి గౌడ్ భార్య బుజ్జమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, తమ వంతుగా రూ.5,000 ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి అలివేలుమంగ శ్రీనివాస్, ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, వార్డు సభ్యులు దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్, రాగిరు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని, ఆ కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.


# ముసాయిదా ఓటరు జాబితా సవరణకు సహకరించాలి..జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**--సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాల స్వీకరణ**

**-- సెప్టెంబర్ 1 నుంచి గ్రామాలు, వార్డుల వారీగా హియరింగ్స్**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాలో మ్యాపింగ్ కానీ ఓటర్లు, అనామిలి ఓటర్లకు జారీ చేసే నోటీసులు, తదుపరి నిర్వహించే పరిశీలన ప్రక్రియకు అన్ని రాజకీయ పార్టీలు



సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ కోరారు. గురువారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పై సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, దీనిపై అదే రోజు నుండి సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ముసాయిదా ఓటరు జాబితాలో మ్యాపింగ్ కానీ ఓటర్లు,



వివిధ కారణాలతో పేర్లు రాని ఓటర్లకు ముందుగా నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, అనంతరం వారి పారాలను పరిశీలించి తగు చర్య తీసుకోనున్నట్లు తెలిపారు. ముందుగా మ్యాపింగ్ కానీ,వివిధ కారణాలతో పేర్లు రాని ఓటర్లకు నోటీసులు ఇవ్వవలసి ఉందని చెప్పారు.అలాంటి ఓటర్ల సౌకర్యార్థం ఓటర్లు ఎక్కువగా ఉన్నచోట గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో రెండు, మూడు వార్డులకు కలిపి ఒక చోట బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు ఏఈ ఆర్ఓ లు ఓటర్ల వద్దకు వెళ్లి వివరాలను పరిశీలించి ఓటరు ద్వారా అవసరమైన ధ్రువపత్రాలను స్వీకరిస్తారని తెలిపారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ముందుగా ముసాయిదా ఓటరు జాబితా బీఏలకు వెళ్లేలా చూడాలని, ఎవరైనా అభ్యంతరాలు చేయదల్చుకుంటే ఫారం – 6,7,8 లలో సీఈవో వెబ్సైటు లేదా ప్రత్యక్షంగా బిఎల్ఓ, ఏ ఈఆర్వోలకు సమర్థించవచ్చని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా పై వచ్చే అభ్యంతరాలను అక్టోబర్ 15 వరకు విచారణ నిర్వహించి తర్వాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయమై బిఎల్ఓ లు, సూపర్వైజర్లు ఏఈఆర్ ఓ లందరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, సెప్టెంబర్ 1 నుండి షెడ్యూల్ విడుదల చేసి ఆయా గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి హీయరింగ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలకు రాజకీయ పార్టీలు బూతు స్థాయి ఏజెంట్లు(బి ఎల్ ఏ) లను నియమించాలని చెప్పారు.పెండింగ్ ఎన్యూమరేషన్ ఫారాల పరిష్కారం,మరియు నోటీసుల పరిష్కారం వివరాలను ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు వివరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేర్లు,స్పెల్లింగులు, ఫోటో తదితర వాటికి సంబంధించి తప్పొప్పులను సరిచేయాలని, పోలింగ్ కేంద్రాల వారిగా లేదా ఆయా వార్డులలో నిర్వహించే హియరింగ్స్ ఓటర్లకు ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్వో దశరథ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున ముంతాజ్ అలీ, బిజెపి నుండి పి. లింగస్వామి, సిపిఐ నుండి నర్సిరెడ్డి, టిడిపి నుండి తేలు అన్నారవి, ఎన్సిపి నుండి ఎండి రఫీ, ఏఐఎంఐఎం నుండి ఎండి ఖాజా గౌస్ మొయుద్దిన్, ఏ ఏపీ నుండి అద్దంకి రవీందర్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# పాత ఐరన్ విద్యుత్ స్తంభం తొలగింపు

**అక్షరకలం బీబీనగర్**

బీబీనగర్ మండల కేంద్రంలో ప్రజల భద్రతకు ముప్పుగా పరిణమించిన పాత ఐరన్ విద్యుత్ స్తంభాన్ని (45)తొలగించి, దాని స్థానంలో నూతన సిమెంట్ విద్యుత్ స్తంభాన్ని దశలా వారీగా ఏర్పాటు చేయించినట్లు సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక వీధిలో ఐరన్ పోల్స్ వల్ల కరెంటు షాక్ జరుగుంతిది అని స్థానిక ప్రజలు, తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని తన దృష్టికి రావడంతో వెంటనే స్పందించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి, తక్షణమే ఐరన్ పోల్‌ను తొలగించి, దాని స్థానంలో



నూతన సిమెంట్ స్తంభం ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. అలాగే సర్పంచ్ గారు అడగగానే స్పందించిన ఏ ఈ మనోహర్ రెడ్డి రెడ్డి గారికి మరియు లైన్మెన్ శ్రీనివాస్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్, కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, మరియు కాలనీ వాసులు దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, ఆంజనేయులు, సుదర్శన, రవీంద్ర , హెల్పర్ అంబజ్ఞ్ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**అక్షర కలం, చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ముత్యాల గణేష్ జన్మదిన వేడుకలను రాజీవ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు నాయకులు.అదేవిధంగా అధ్యక్షులు ముత్యాల గణేష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను చేపట్టాలని,ఆయన చేసే ప్రజాసేస్కర పదవులే ఆయనకు నిలువెత్తు నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు ఉపాధ్యక్షులు అంజిరెడ్డి,ప్రధాన కార్యదర్శి ఖయ్యూం,నల్ల నరసింహ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నందగిరి భీమయ్య,రామాలయం దేవాలయ ట్రస్ట్ ధర్మకర్త ఆవుల యేసు యాదవ్,షాదిఖానా మాజీ చైర్మన్ పాషా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాని గోపాల్,ఐఎన్ టిసి బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య,చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా,నిమ్మల ప్రభాకర్,దర్శనం విద్యాసాగర్,కార్యకర్తలు ,తదితరులు,పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# గ్రామాలు, వార్డుల్లో ఓటర్ల 'హియరింగ్' సమావేశాలు

## ఓటరు జాబితా పరిశీలనకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలి

### కలెక్టర్ చంద్రశేఖర్

### లీగల్ స్క్రూటినీ దృష్ట్యా ఫైళ్లు జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించినందున ఓటరు జాబితాలో మ్యాపింగ్ కానీ ఓటర్లు,అనామిలీ ఓటర్ల వివరాలను పరిశీలించేందుకు గ్రామ,మున్సిపల్ వార్డుల వారిగా నిర్వహించే సమావేశాలకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి చంద్ర శేఖర్ ఆదేశించారు. గురువారం ఆయన ఉదయాదిత్య భవన్ లో సర్ పై ఏ ఈ ఆర్ ఓ లు,ఈ ఆర్ ఓ లకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో సర్ డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించినందున ఏ ఈఆర్ఓలను, బిఎల్ఓలను సూపర్వైజర్లను అభినందించారు. మ్యాపింగ్ కానీ,వివిధ కారణాలవల్ల జాబితాలోకి రాని ఓటర్ల వివరాలను తెలుసుకునేందుకు, వారి వివరణలు వినేందుకు ఓటర్లు ఎక్కువగా ఉన్నచోట గ్రామాలు, మున్సిపాలిటీలలో పోలింగ్ కేంద్రాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి హియరింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన స్థలం, తేది ,సమయాలను ముందే తయారు చేయాలని, ఓటర్లు ఎక్కువ ఉన్నచోట వారున్న చోటుకు వెళ్లి సమావేశాలు నిర్వహించి హియరింగ్స్ నిర్వహించాలని చెప్పారు. ఈ విషయమ పై విస్తృత ప్రచారం నిర్వహించాలని, హియరింగ్ కు ఓటరు ఎలాంటి ధ్రువ పత్రాలు తీసుకురావాలో ముందే తెలియజేయాలని, షెడ్యూల్ ను ముందు రోజే గ్రామాలు, వార్డులలో టామ్ టామ్ చేయించాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికను జాగ్రత్తగా రూపొందించాలన్నారు. అనామాలిస్ పై ముందే పరిశీలన చేసుకొంటే గ్రామాలకు వెళ్ళినప్పుడు పరిష్కారం సులభమవుతుందని చెప్పారు. కొత్తగా 49 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న దృష్ట్యా ఈ ఫోలింగ్ కేంద్రాలకు బి ఎల్ ఏలను నియమించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించాలని ఆదేశించారు. సర్ కార్యక్రమంలో భాగంగా చేపట్టే అన్ని పనులకు సంబంధించి లీగల్ స్క్రూ టిని ఉంటుందని, అందువల్ల అన్ని రకాల అంశాలకు సంబంధించిన ఫారాలు, ఫైళ్లు జాగ్రత్తగా నిర్వహించాలని, ప్రతి ఫారం పై బిఎల్ఓ, ఏ ఈ ఆర్ ఓ రిమార్క్స్ ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూ భారతి, 22 ఏ భూముల అప్లికేషన్లను పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,డిఆర్ఓ దశరథ్, ఆర్డీవోలు, ఏఈఆర్ఓ లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలి : ఎమ్మెల్యే వేముల వీరేశం

### నకిరేకల్‌లో సర్ రెండో విడత ప్రక్రియపై శిక్షణ



**అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం**

నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని నారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సర్ రెండో విడత ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు. శిక్షణలో భాగంగా సర్ రెండో విడతలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఓటర్ల జాబితా పరిశీలన, ఓటర్ల వివరాల సేకరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటరుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సర్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే దిశగా అధికారులు, బి ఎల్ వో లు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఆర్. ఓ లెవల్ కోఆర్డినేటర్ చామల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పూజర్ల శంభయ్య, నియోజకవర్గ పరిధిలోని. బి ఎల్ వో లు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలీటెక్నిక్ విలీనాన్ని రద్దు చేయాలి: బీఆర్ఎస్వీ

**అక్షరకలం దేవరకొండ:**



కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'శక్తి' స్కీమ్‌తో పాటు జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం దేవరకొండ పట్టణంలో ఆయన ?లాడుతూ.. పాలీటెక్నిక్ విద్యను శక్తి విభాగంలో విలీనం చేయడం సముచితం కాదన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పీపీపీ విధానంలోకి తీసుకెళ్తే ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద విద్యార్థులపై ఫీజుల భారం పడి సాంకేతిక విద్యకు దూరమవుతారని తెలిపారు. అలాగే ఈ విలీన నిర్ణయంతో నేరుగా ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశించే లెటరల్ ఎంట్రీ సదుపాయానికి ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. ఒకవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా, మరోవైపు విద్యార్థులను ప్రైవేట్ వర్సిటీల వైపు నెట్టడం సరికాదని విమర్శించారు. పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాలీటెక్నిక్ విద్యను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా ముదిగొండ హరిదాస్ జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**అక్షరకలం దేవరకొండ**

బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకుడు ముదిగొండ హరిదాస్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, హరిదాస్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... హరిదాస్ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజా సేవలో మరింత చురుగ్గా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేతావత్ భీల్యానాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, కౌన్సిలర్లు పొట్ట మురళి, పొట్ట మధు, సర్పంచ్ అడారపు హరికృష్ణతో పాటు నాయకులు బొడ్డు మల్లేష్, జమీర్ బాబా, గుండాల వెంకట్, మైనంపల్లి ప్రవీణ్, బత్తుల ఆంజనేయుల పాల్గొన్నారు.

## రాంపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ



రాంపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డి విద్యార్థులకు యూనిఫామ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, పాఠశాలలో లభిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల చదువుతో పాటు వారి ఆరోగ్యం, పరిశుభ్రత, క్రమశిక్షణకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ పరిశీలించారు. భోజనం నాణ్యత, పరిశుభ్రత, విద్యార్థులకు అందుతున్న విధానాన్ని పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన మరియు పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు, శ్రీశైలం, అమర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు యూనిఫామ్‌లు పంపిణీ చేయడంతో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# భూ వివాదానికి తెరదించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

### --భూమికి ఫెన్సింగ్ చేయాలని రెవిన్యూ, మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశం

**అక్షర కలం : చిట్యాల**



చిట్యాల పట్టణ కేంద్రంలోని 649 సర్వేనెంబర్ లోని 1.12 గుంటల భూమిని టీటీడీ కళ్యాణ మండపం నిర్మాణం కోసం 2002లో కొనుగోలు చేయడం జరిగిందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వెల్లడించారు. గత కొద్దిరోజులుగా చిట్యాల పట్టణ కేంద్రంలోని భువనగిరి రోడ్డు లో 649 సర్వే నెంబర్ లో గల 1ఎకరం 12 గుంటల భూమి కబ్జాకు గురవుతుందని వస్తున్న ఆరోపణలపై గురువారం ఆయన ఫామ్ హౌస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ శాసనమండలి సభ్యుడు చెరుపల్లి సీతారాములతో కలిసి ఆయన మాట్లాడారు. 2002లో చిట్యాల పట్టణ కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం టిటిడి కళ్యాణ మండపం నిర్మించాలనే ఉద్దేశంతో దాతల సహకారంతో పట్టణ కేంద్రంలోని భువనగిరి రోడ్డులో గల సర్వే నెంబర్ 649లో రోడ్డు ఫేస్ కలిగిన 1ఎకరం 12 గంటల భూమిని రెండు లక్షల 50 వేలకు ధర చేసుకొని 2,25,000 రూపాయలు చెల్లించి మిగిలిన సొమ్మును రిజిస్ట్రేషన్ అనంతరం చెల్లించే విధంగా అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. కాలక్రమేనా అట్టి భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడంలో సంబంధిత గ్రామపంచాయతీ, మునిసిపల్ అధికారులు నిర్లక్ష్యం చేయడంతో అట్టి భూమి గత కొద్ది రోజుల క్రితం కొంతమంది వ్యక్తులచే రోడ్డు ఫేస్ కలిగిన 12 గంటల భూమి ఆక్రమణకు గురి కావడంతో చిట్యాల పట్టణవాసులు ఆగ్రహించి ఇట్టి విషయాన్ని మీడియా, సంబంధిత అధికారుల, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఈ భూ వివాదం చిలికి చిలికి గాలి వానలా మారి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దృష్టికి వెళ్ళింది. ఆనాడు భూమి కొనుగోలు విషయంలో ప్రధాన పాత్ర పోషించిన ఈయన ఈ వివాదంపై స్పందిస్తూ రోడ్డు ఫేస్ నుంచి వెనుక వరకు హద్దులతో 1ఎకరం 12 గంటల భూమి విక్రయించిన మాట వాస్తవమేనని కానీ ప్రస్తుతం కొందరు వ్యక్తులు రోడ్డు ఫేస్ 12 గుంటల భూమి కబ్జా చేయడం సరి కాదని అట్టి భూమిని కబ్జా చేసి నాటిన ఫెన్సింగ్ పలకలను వెంటనే తొలగించి సర్వే చేయించి ఎకరం 12 గంటల భూమిని తిరిగి ఫెన్సింగ్ చేయాలని రెవిన్యూ, మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. ఇట్టి భూమిని పట్టణ అవసరాల కోసం మున్సిపల్ పాలకవర్గ తీర్మానం మేరకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీత, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి వివిధ పార్టీలకు పాల్గొన్నారు..

# పోరంబోకు భూమిపై వివాదం.. అధికారులకు ఫిర్యాదు

### డబ్బులు తీసుకుని తప్పుడు పట్టాలు చేస్తున్నారంటూ ఆరోపణలు

### 50 ఏళ్లుగా సాగులో ఉన్న భూమిలోకి వచ్చి దౌర్జన్యం చేశారని ఫిర్యాదు

### విచారణ జరిపి న్యాయం చేయాలని తహసీల్దార్‌కు బాధితుడు వినతి

**తుంగతుర్తి ఆగస్టు 20 (అక్షర కలం)**

తుంగతుర్తి: మండలంలోని దేవునిగుట్ట తండాకు చెందిన గూగులోత్ కృష్ణ, తుంగతుర్తి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తూ తమ తండాలోని పోరంబోకు, దేవుని ఇనాం సర్వే నెంబర్



(591,592, 593) లో గల భూములకు సంబంధించి అక్రమంగా పట్టాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. దేవునిగుట్ట తండాకు చెందిన గూగులోత్ భాస్కర్ జతీు , ప్రస్తుతం నూతనకల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏగా పనిచేస్తున్నారని తెలిపారు. తమ తండాలోని పోరంబోకు, దేవుని ఇనాం భూములను డబ్బులు తీసుకుని ఇతరుల పేర్లపై పట్టాలు చేస్తున్నారని ఆరోపించారు.

**50 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమి**

తన ఇంటి ముందు ఉన్న సుమారు ఐదు గుంటల పోరంబోకు భూమిని గత 50 సంవత్సరాలుగా తమ కుటుంబం సాగు చేసుకుంటూ, ఇళ్ల అవసరాల కోసం వినియోగించుకుంటున్నామని కృష్ణ తెలిపారు. అయితే తాజాగా భాస్కర్ తన భూమిలోకి వచ్చి, అది తనదేనని, తన పేరుపై పట్టా ఉందని చెబుతూ తనపై, తన కుమార్తె, కుమారుడిపై దౌర్జన్యానికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**తప్పుడు పట్టాలపై సమగ్ర విచారణ చేయాలి**

తండాలో భూముల వ్యవహారంపై జరుగుతున్న అక్రమాలను అధికారులు పూర్తిస్థాయిలో విచారించాలని కృష్ణ కోరారు. తన కుటుంబం ఎన్నో సంవత్సరాలుగా వినియోగించుకుంటున్న భూమిపై అక్రమంగా హక్కులు కల్పించినట్లయితే వాటిని పరిశీలించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. భాస్కర్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి, నిజానిజాలను నిర్ధారించిన అనంతరం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని తహసీల్దార్‌ను కోరారు. దీనిపై స్థానిక తహసీల్దారును వివరణ కోరగా ఆయన స్పందిస్తూ నా దృష్టికి వచ్చిన ఈ ఫిర్యాదును పరిశీలించి, ఆర్ఐ తో ఫీల్డ్ దర్యాప్తు చేయించి తగిన చర్యలు తీసుకుంటాను అన్నారు

# జన గణన ప్రతుల దహనం

**అక్షర కలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20:**

కేంద్ర ప్రభుత్వం జన గణన ప్రతులల్లో ఓబీసీ కాలాన్ని చేర్చక పోవడాన్ని నిరసిస్తూ, జన గణన ప్రతులను గురువారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా లో జాతీయ బీసీ హక్కుల పోరాట సంఘం నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ, జన గణనలో భాగంగా బీసీ కులగణన



చేపడతామని హామీ ఇచ్చిన ప్రధాని మోడీ ఆ మాటను విస్మరించి బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు. 2025 ఏప్రిల్ 1న కేంద్ర క్యాబినెట్ సమావేశంలో దేశవ్యాప్తంగా బీసీ కుల గణన చేపడతామని ప్రధాని ప్రకటించినట్లు తెలిపారు. కుటుంబాల తొలి దశ లెక్కింపులో ఓబీసీ కుటుంబాలను చేర్చాలన్న డిమాండ్ ను పట్టించుకోలేదని తెలిపారు. 2వ దశలో కులగణన చేపడతామని హామీ ఇచ్చారని, కులగనన చేపడితే ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ లు పెంచాల్సి వస్తుందన్న ఉద్దేశంతో, అలాగే చట్ట సభల్లో రిజర్వేషన్ పెంచాలనే డిమాండ్ ముందుకు వస్తుందనే ఉద్దేశంతో బీసీల లెక్కింపులో ఓబీసీలపై వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా బీసీల ఉద్యమ ఆకాంక్షను గుర్తించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వం మెడలు వచ్చే విదంగా బీసీ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు, ప్రజావాణి సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మహేశ్ వర్మ, తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మంచర్ల సదానందం, సీనియర్ న్యాయవాది కర్రె లచ్చన్న, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా మహమ్మద్ లతీఫ్, న్యాయవాది సురేందర్ చారి, బీసీ నాయకులు చంద్రగిరి చంద్రమౌళి, చంద్రకాంత్, అంకం సతీష్, పడాల శివతేజ, ఆరండుల రాజేశం, బూర రవీందర్, బొంగోని విద్యాసాగర్ లు పాల్గొన్నారు

# జూరాల డ్యాంపై ఘోర రోడ్డు ప్రమాదం

**గద్వాల్ టౌన్ అక్షర కలం:**

ధరూర్ మండల జూరాల ప్రాజెక్టు డ్యాంపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ ఇద్దరు యువకులు గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. ధరూర్ ఎస్ఐ నందీకర్ తెలిపిన వివరాల ప్రకారం... బాలనగర్ మండలం మండలానికి చెందిన గణేష్(23), శివకుమార్(24), శ్రీకాంత్ ముగ్గురు కలిసి బుధవారం జూరాల ప్రాజెక్టు సందర్శనకు వచ్చారు. ఒకే బైక్ పై ముగ్గురు జూరాల పరిసర ప్రాంతాలను చూసి బుధవారం రాత్రి జూరాల డ్యాం రోడ్డు మీదుగా గద్వాల వైపు బయలుదేరారు. డ్యాం రోడ్డుపై ఉన్న స్పీడ్ బ్రేకర్లు కనిపించకపోవడంతో బైక్ స్పీడ్ బ్రేకర్ మీద నుంచి గాలిలోకి ఎగిరిపడింది. బాలనగర్ కు చెందిన గణేష్(23),శివకుమార్(24) తీవ్రంగా గాయపడారు. పెద్దాయపల్లికి చెందిన శ్రీకాంత్ కు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు గాయపడిన వారిని గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం గణేష్ , శివకుమార్ లను మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రి తరలించగా, శ్రీకాంత్ హైదరబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మహబూబ్ నగర్ లో చికిత్స పొందుతున్న గణేష్ , శివకుమార్ లు గురువారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నందీకర్ తెలిపారు. ప్రమాదానికి స్పీడ్ బ్రేకర్లే కారణమై ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.





## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన. ఎమ్మెల్యే డా,,తెల్లం.వెంకట్రావు, పూనెం.కృష్ణ దొర,

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలంకునవం ంరోడ్‌లోనిస్వర్గీయ రాజీవ్.గాంధీ,విగ్రహంవద్దపూలమాలలు వేసిఘనంగానివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం. వెంకట్రావు,భద్రాచలంమేజర్.గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం.కృష్ణ దొర,అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోస్వర్గీయరాజీవ్.గాంధీ,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకట్రావు, మాట్లాడుతూ.భారతదేశ ఆధునిక నిర్మాణానికిపునాదులువేసినదూరదృష్టి కలిగిన నాయకుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ, అని అన్నారు. దేశ సమగ్ర అభివృద్ధి,సాంకేతికరంగంలో విప్లవాత్మక మార్పులు,యువతకు అవకాశాల కల్పన,పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం,దేశాన్ని ఆధునిక సాంకేతికతవైపునడిపిం చడంలోరాజీవ్.గాంధీ,సేవలుచిరస్మం ణీయ మనితెలిపారు.దేశానికిఎన్నోసేవల ందించిన ఘనత స్వర్గీయరాజీవ్ గాంధీ,దని,ఆయనఆశయాలు,దేశాభివృద్ధి కోసంచేసినకృషినేటితరానికి స్ఫూర్తిదాయకమనిఎమ్మెల్యేపేర్కొ





న్నారు.ప్రజాస్వామ్యవిలువలు,యువతఅభ్యున్నతి,దేశప్రగతికోసంఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూముందుకుసాగాలనిపిలుపునిచ్చారు ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుయద్దనపుడి.రాములు(తి రువూరు)నుశాలువా తోసత్కరించినారుఈకార్యక్రమంలోపార్టీనాయకులుభోగాల.శ్రీనివాస్.రెడ్డి,రత్నం.రమాకాంత్ ,నర్రా.రాము,భీమవరపు. వెంకటరెడ్డి,పెద్దినేని.శ్రీనివాస్, తాళ్ళపల్లి.రమేష్ గౌడ్,కురిచేటి. శ్రీను,బండారు.నాగేశ్వరరావు,చాట్ల. రవి,హనుమంతరావు,అందుర్తి. క్రాంతి కుమార్,వార్డు సభ్యులు భూక్య.సుశీల,కారం.దుర్గారావు, తాటి.ఉదయ్,ఒగ్గె.రమణ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి.విజయ్,తదితరులుపాల్గొన్నారు.

## సాదా బైనమా, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు**



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20:**

జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాదా బైనమా, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేటాయించిన భూ సంబంధిత అంశంపై విచారణ చేపట్టి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, భూ సంబంధిత అంశంపై అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా, భూభారతి దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి, పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం హాజీపూర్ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా, భూ భారతి దరఖాస్తులను రికార్డులను అనుసరించి వేగవంతంగా పరిష్కరించాలని తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన అనామలీస్ కు నోటీసుల జారీ, తదుపరి చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులు అన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించి, సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భూ సంబంధిత దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారుల పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత

**వీణవంక, ఆగస్టు 20 ( అక్షర కలం ):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పత్రాలను గురువారం ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా అందజేశారు. ?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, పేద కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వంత ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని కోరారు. ఇళ్ల మంజూరీ పత్రాలు అందుకున్న పేదలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపర్తి సంధ్య, రాపర్తి రవి, పంజాల సతీష్ గౌడ్, మధుకర్, రాపర్తి కొండల్, చేపూరి రాజు, బిక్షపతి, వార్డు సభ్యులు శ్రీధర్ రెడ్డి, చేపూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...



# 22 నుంచి ఇండ్ల స్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర

**జర్నలిస్టు అమరుదు షోయబుల్లా ఖాన్ వర్ధంతి రోజున ఆయన స్వస్థలం సుబ్లేడు నుంచి ప్రారంభం**

**తొలిరోజు తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండల కేంద్రాల్లో పర్యటన**

**జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మండల కేంద్రాల్లో సాగనున్న యాత్ర**

**అన్ని మండలాల్లోని తహశీల్దారులకు వినతిపత్రాలు**

**ఏ రాజకీయ పార్టీకి, ప్రభుత్వాలకు ఈ యాత్ర వ్యతిరేకం కాదు**

**జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలుపుకోవాలని డిమాండ్**

**విలేకరుల సమావేశంలో**

**టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్- హెచ్ 2843), ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22




నుంచి పాదయాత్ర చేపడుతున్నట్లు ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. నైజాం ప్రభువుకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన జర్నలిస్టు షోయబుల్లాఖాన్ వర్ధంతి రోజున ఆయన స్వస్థలం తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామంలోని విగ్రహం వద్ద నుంచి యాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర ఏ రాజకీయ పార్టీకి, ప్రభుత్వానికి కానీ వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. కేవలం జర్నలిస్టులకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీని గుర్తు చేయటం కోసమే అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖదీర్, శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఖమ్మం జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో సాగే ఈ పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. యాత్రలో భాగంగా అన్ని మండల కేంద్రాల్లోని తహశీల్దార్లకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. చాలీచాలని వేతనాలు, ఆర్థిక ఇబ్బందుల నడుమ అద్దెలు చెల్లించలేని దయనీయ స్థితిలో ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామన్న హామీ ఆచరణకు నోచుకోలేదని అన్నారు. ఆ హామీని గుర్తుచేయడం కోసమే ఈ పాదయాత్ర అని, ఇదీ ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. ఈ పాదయాత్రను రాజకీయం చేయాలని కొందరు చూస్తుండటంపై మండిపడ్డారు. యూనియన్ లు, రాజకీయాలకు అతీతంగా సాగే ఈ పాదయాత్రకు పార్టీలు, ప్రజా సంఘాల నేతలతో పాటు ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. జర్నలిస్టులు కూడా యూనియన్ లకు అతీతంగా తరలివచ్చి పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 15 రోజులపాటు ఈ పాదయాత్ర సాగుతుందని పేర్కొన్నారు. ఓవైపు వృత్తి ధర్మం నెరవేరుస్తూనే మరోవైపు ఈ పాదయాత్ర సాగించాల్సి ఉంటుంది కాబట్టి పరిస్థితులను బట్టి విరామం ఇస్తూ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. తొలిరోజు పాదయాత్రలో భాగంగా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామంలోని షోయబుల్లాఖాన్ విగ్రహం వద్ద నుంచి ఈ యాత్రను ప్రారంభించి నేరుగా మండల కేంద్రానికి చేరుకుంటుందని, అక్కడి నుంచి కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండల కేంద్రాల్లో యాత్ర నిర్వహిస్తామని, ఆయా ప్రాంతాల్లోని తహశీల్దారులకు వినతిపత్రాలు ఇస్తామన్నారు. మండల కేంద్రాల్లోని సెంటర్లలో జర్నలిస్టు మిత్రులతో సభలు నిర్వహిస్తామన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను సానుకూలంగా స్వీకరించి ప్రతి ఒక్కరూ పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దగ్గుబాటి మాధవరావు, స్టేట్ ఈసీ మెంబర్ చక్రవర్తి, సీనియర్ జర్నలిస్టు నాగేందర్ రెడ్డి, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు జానీపాషా, ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి గరిడేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీతో, పారదర్శకంగా పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఎస్ఐఆర్ లో భాగంగా నోటీసుల జారీ, ధ్రువపత్రాల పరిశీలన వరకు పక్కాగా చర్యలు చేపట్టాలి**

**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధృవపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలి**

**వి.వెంకటాయపాలెం గ్రామంలో ఎస్ఐఆర్ లో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్ల నోటీసులు జారీ, దృవీకరణ ప్రతాలు పరిశీలన ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**





ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, తదుపరి ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.గురువారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని వి. వెంకటాయపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్‌లో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్ల పరిష్కార ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నోటీసులు అందుకున్న ఓటర్లతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. నోటీసుల జారీకి సంబంధించిన రికార్డులను, ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న ధృవపత్రాలను పరిశీలించి, ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారునోటీసుల జారీ, ధ్రువపత్రాల స్వీకరణ, పరిశీలన, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం తదితర ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సహాయాన్ని అందిస్తూ, ప్రతి కేసును నిబంధనల ప్రకారం పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలో ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ అన్సారి, వి.వెంకటాయపాలెం గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ, బీఎల్ఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20:**

విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే చర్యలలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని తెలిపారు. అదనంగా నిర్మిస్తున్న గదులు, భోజనశాల పనులను త్వరగా పూర్తి చేయాలని, వంటశాలలు, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషకాహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, విద్యార్థుల గైర్హాజరును ప్రతిరోజు పర్యవేక్షిస్తూ, విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని పల్లంగూడ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం, నూతనంగా నిర్మిస్తున్న విఓ భవనాల పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామంలోని డంప్ కంపోస్ట్ పిట్ ను పరిశీలించి, వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న శాశ్వత కూరగాయల పందిరి సాగును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తాళ్లపల్లి మౌనిక యూనిట్‌లో చేపట్టిన ఈ సాగుకు యూనిట్ వ్యయం 2 లక్షల 50 వేల రూపాయలు కాగా, ఉద్యానవన శాఖ ద్వారా 1 లక్ష రూపాయల రాయితీ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఇలాంటి ఆధునిక సాగు పద్ధతులను వినియోగించుకుని అదనపు ఆదాయం పొందేలా ప్రోత్సహించాలని సూచించారు. గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, పల్లె దవాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు, హాజరు, బోధన విధానంపై వివరాలు తెలుసుకుని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. మండలంలోని రేకులగూడలో గల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో అదనంగా నిర్మిస్తున్న గదులు, వంటశాలను పరిశీలించి నిర్మాణ పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి సప్తర్ అలీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955